తన వృత్తిని పవిత్రంగా, గౌరవంగా భావించే వ్యక్తి ఒక్క క్షణం కూడా సోమరిగా ఉండలేడు.
- మహాత్మాగాంధీ


Truth of News

PRGI Reg No: APTEL/26/A4782

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 363 | శుక్రవారం 24 జూలై 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## సీజేపీ ఆందోళనపై
# ఉక్కుపాదం

- ఢిల్లీలో ఎన్ఎస్ఏ అమలుకు నిర్ణయం
- ఏడాది పాటు నిరసనకారులు నిర్బంధానికి పోలీసులకు అధికారం
- గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన లెఫ్టినెంట్ గవర్నర్
- జంతర్ మంతర్‌కు భారీగా తరలివచ్చిన విద్యార్థులు, యువత
- నేడు దేశవ్యాప్త ఆందోళనలకు సీజేపీ పిలుపు

న్యూఢిల్లీ - సూర్యవాస్తవం

నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈలో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన ఆందోళనపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్రం సిద్ధమైంది. దేశ రక్షణగా మారిన యువత, విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు ఢిల్లీలో జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఏ)ను అమలు చేయనుంది. దీని ద్వారా ప్రజలను నిర్దిష్ట కాలం(మూడు నెలలు) పాటు, నిరసనకారులను ఎటువంటి విచారణ

- మిగతా 2లో..

## యువత భవిష్యత్తే తొలి ప్రాధాన్యం..

- నీట్ లీక్ దోషులపై మోదీ కీలక వ్యాఖ్యలు.



న్యూఢిల్లీ - సూర్యవాస్తవం

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణను వేగవంతం

- మిగతా 2లో..



# స్తంభించిన పార్లమెంట్

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళన
- వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాల హోరు
- విద్యార్థులు ఒంటరివారు కాదు..
- మేం వాళ్లతో ఉన్నాం:గాంధీ స్మృతికేంద్రం వద్ద నివాళులర్పించిన ఇండి కూటమి నేతలు

న్యూఢిల్లీ - సూర్యవాస్తవం

దేశంలో కుప్పకూలిన విద్యా వ్యవస్థకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాల ఆందోళనతో పార్లమెంట్ స్తంభించింది. గురువారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోళం నెలకొంది. దీంతో ఉభయ సభలు వాయిదాల పర్వం తొక్కాయి. లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు సిద్ధపడ్డారు. అయితే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాల హోరెత్తించారు. దీంతో సభను రెండు నిమిషాల్లోనే మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు. తిరిగి

- మిగతా 2లో..

## నా టైం వేస్ట్ చేయొద్దు....

- జస్టిస్ సూర్యకాంత్
- పోలీసుల దాష్టికాల వీడియోలు చూడాలని కోరడంతో.... విచారణ వినతిని తోసిపుచ్చిన వైనం
- సీజేఐ సూర్యకాంత్ కామెంట్స్‌పై కాక్రోచ్‌ల ఫైర్..!
- ఇలాంటి వ్యక్తులు మన ప్రజాస్వామ్యానికి ఒక మచ్చ
- కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్



2లో

## దేశంలోని న్యాయస్తానాలు చనిపోయాయి

- సుప్రీంకోర్టు లాయర్ భాను ప్రతాప్ సింగ్



**న్యూఢిల్లీ - సూర్యవాస్తవం:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సుప్రీంకోర్టు లాయర్ భాను ప్రతాప్ సింగ్ వివిధ ప్రజా ఉద్యమాలు, ఆందోళనలకు సంఘీభావం తెలుపుతూ ప్రసంగాలు చేశారు. ఆయన తన కామెంట్స్ లో, ప్రభుత్వ విధానాలను, ప్రశ్నించే వారిపై అణచివేతను, రాజ్యాంగ హక్కుల పరిరక్షణను

- మిగతా 2లో..

## ఇది మరో స్వతంత్ర పోరాటం

- విద్యార్థుల చేతులు పట్టుకుని, నా శక్తిని వారికి అందిస్తా
- వారి ఉజ్జ్వల భవిష్యత్తు కోసం తోడుగా ఉంటాను
- రియల్ హీరో ప్రకాష్ రాజ్



**ఢిల్లీ ప్రతినిధి - సూర్య వాస్తవం :** ప్రకాష్ రాజ్ కేవలం వెండితెరపైనే కాకుండా నిజజీవితంలోనూ ఎంతోమందికి సాయం చేస్తూ 'రియల్ హీరో' అనిపించుకున్నారు. విభిన్న పాత్రలతో అద్భుతమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, పలు సామాజిక కార్యక్రమాలు, సేవా దృక్పథంతో, ప్రజా సమస్యలపై స్పందించి అనేక మందికి ఆదర్శంగా నిలిచారు.ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ అక్రమాలకు వ్యతిరేకంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి

- మిగతా 2లో..



## మరో ప్రశ్నాపత్రం లీక్

- అంగట్లో మిషన్ లెర్నింగ్ ఫర్ ఐటీటీ, ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్‌థియరీ ప్రశ్నాపత్రాలు
- రెండు పరీక్షలు రద్దు
- వేలాది మంది విద్యార్థులపై ప్రభావం!
- జనసంబంధిత ప్రొఫెసర్‌పై వేటు

3లో

# 'ఏపీ అస్త్రం' ఆవిష్కరణ..

- భవిష్యత్ పోలీసింగ్‌పై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- విజయవాడలో 'ఏపీ అస్త్రం' మొబైల్ యాప్‌ను ఆవిష్కరించిన సీఎం
- ఫ్యూచర్ పోలీసింగ్ సదస్సులో పోలీసు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం
- ఏఐ, డిజిటల్ టెక్నాలజీతో పోలీస్ వ్యవస్థను ఆధునీకరించాలని సూచన
- పోలీసులకు ప్రత్యేక సర్టిఫికేషన్ కోర్సులు ప్రవేశపెట్టాలని ఆదేశం
- రతన్ టాటా హబ్, విట్ యూనివర్సిటీతో పోలీసు శాఖ ఒప్పందాలు




**అమరావతి - సూర్య వాస్తవం :**

ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు వ్యవస్థను ఆధునిక సాంకేతికతతో పటిష్టం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా విజయవాడ పోలీసులు రూపొందించిన 'ఏపీ అస్త్రం' మొబైల్ యాప్‌ను ముఖ్య మంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. విజయవాడలోని అంబేద్కర్ కళా వేదికలో మూడు రోజుల పాటు జరిగిన 'ఏపీ పోలీస్ రిట్రీట్-2026: ఫ్యూచర్ పోలీసింగ్' కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం, నేరస్థుల పద్ధతులు పూర్తిగా మారిపోయాయని, ఈ సవాళ్లను

- మిగతా 3లో..



## అసెంబ్లీ పునరుద్ధరణ
# పనుల వేగం పెంచాలి

- పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ సమక్షంలో సమీక్ష

హైదరాబాద్ - సూర్యవాస్తవం

చారిత్రక ప్రాముఖ్యత కలిగిన అసెంబ్లీ భవనంలో పునరుద్ధరణ, మరమ్మతులకు సంబంధించిన పనులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పరిశీలించారు. గురువారం హైదరాబాద్‌లోని శాసనసభ, శాసన మండలి సంయుక్త భవనాన్ని సందర్శించారు. గత కొంతకాలంగా ఆగాఖాన్ ట్రస్ట్ , రోడ్లు, భవనాల శాఖ సంయుక్తంగా చేపట్టిన పునురు ద్ధణ పనుల గురించి సీఎం ఈ సందర్భం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులు, ఇంకా జరగాల్సిన వాటిపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు. ఈ మరమ్మతుల కోసం రూ. 30 కోట్లు కేటాయించినట్టు సమాచారం. ఇందులో కొంత మొత్తాన్ని ఆగాఖాన్ ట్రస్ట్, మరికొంత రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నట్టు సమాచారం. ప్రాంగణం మొత్తం తిరిగిన సీఎం పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ భవనం లోపలా, బయట చుట్టూతా కలియతిరిగారు. గాంధీ విగ్రహం పరిసరాలను పరిశీలించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం కార్యాలయం వైపు జరుగుతున్న పనులనూ తనిఖీ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు

- మిగతా 3లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## నా టైం వేస్ట్ చేయొద్దు....

**ఢిల్లీ ప్రతినిధి – సూర్య వాస్తవం :** ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడులపై అత్యవసర విచారణ జరపాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. మరోవైపు అయితే విద్యార్థుల తరఫున ఈ పిటిషన్ పై వాదనలు వినిపిస్తున్న లాయర్ ఢిల్లీ పోలీసుల దాష్టికాల వీడియోలు చూడాలని కోరడంతో ఛీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ టైమ్ వేస్ట్ చేయొద్దని, అలాగే మీ టైమ్ వేస్ట్ చేసుకోవద్దంటూ, అత్యవసర విచారణ వినతిని తోసిపుచ్చారు. దీనిపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగా.....విద్యార్థుల పిటిషన్ విషయంలో సీజేఐ స్పందించిన తీరుపై కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ ఎక్స్ లో ఘాటుగా స్పందించారు. అంతటి ఉన్నత అధికార పదవులలో ఉన్న ఇలాంటి వ్యక్తులు మన ప్రజాస్వామ్యానికి ఒక మచ్చ వంటివారు అంటూ సీజేఐని ఉద్దేశించి ట్వీట్ చేశారు.

## ఇది మరో స్వతంత్ర పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ నిరసనలు చేపట్టిన విద్యార్థులకు, కార్యాచరణకారులకు ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన అక్కడ జరిగిన 'ఛలో సంసద్' మార్చ్‌లో పాల్గొని రాజ్యాంగ ప్రదర్శనతో కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించారు. ఈ ఆందోళనలో ప్రకాష్ రాజ్ స్వయంగా పాల్గొని విద్యార్థులకు అండగా నిలవగా, ఈ నిరసన కార్యక్రమాలకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి......నా దేశ యువత తమ భవిష్యత్తు కోసం అద్భుతంగా పోరాడుతోంది. మళ్లీ స్వాతంత్ర్య పోరాటం లాంటి ఒక గొప్ప ఉద్యమం ఇక్కడ రూపుదిద్దుకుంటోంది. ఈ మార్పుకు నేను నిరంతరం మద్దతుగా నిలుస్తాను. విద్యార్థుల చేతులు పట్టుకుని, నా శక్తిని వారికి అందిస్తూ వారి ఉజ్జ్వల భవిష్యత్తు కోసం తోడుగా ఉంటాను" అని ప్రకాష్ రాజ్ తెలిపారు......

## దేశంలోని న్యాయస్తానాలు చనిపోయాయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని న్యాయస్తానాలు చని పోయాయని అయన ఏద్దేవా చేశారు.నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, శాంతియుత ఆందోళనలను అణచివేయడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని ఆయన పేర్కొన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆయన పాల్గొని ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే వారిని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని వ్యాఖ్యానించారు

## యువత భవిష్యత్తే తొలి ప్రాధాన్యం..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని తెలిపారు. యువత భవిష్యత్తు దేశానికి అత్యంత కీలకమని పేర్కొన్న ప్రధాని, వారి భవిష్యత్తును దెబ్బతీసే వారిపై రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని వెల్లడించారు. ఇదిలా ఉండగా, నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ వ్యవహారంలో పారదర్శక దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని విచారణను కొనసాగిస్తోంది.

## మరో ప్రశ్నాపత్రం లీక్

డెహ్రాడూన్ – సూర్యవాస్తవం

దేశంలో వరుసగా వెలుగుచూస్తున్న పేపర్ లీక్ ఘటనలు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్న వేళ.. ఉత్తరాఖండ్‌లో మరో పేపర్ లీక్ ఉదంతం బయటపడింది. పరీక్షలకు నెల రోజుల ముందే ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షలో అవే ప్రశ్నలు వచ్చినట్టు తెలియడంతో ఉత్తరాఖండ్ టెక్నికల్ యూనివర్సిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రెండు ఇంజినీరింగ్ సెమిస్టర్ పరీక్షలను రద్దు చేస్తున్నట్టు ప్రకటిం చింది. డెహ్రాడూన్‌లోని వీర్ మాధో సింగ్ భండారీ ఉత్తరాఖండ్ టెక్నికల్ యూనివర్సిటీ (యూటీయూ) పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు రాసిన సెమిస్టర్ పరీక్షల్లో రెండు సబ్జెక్టుల ప్రశ్నాపత్రాలు ముందుగానే బయటకు వచ్చినట్టు తేలింది. దీంతో యూనివర్సిటీ అధికారులు అప్రమత్తమై విచారణ చేపట్టారు. మిషన్ లెర్నింగ్ ఫర్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎంఎల్ టీ), ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్ థియరీ సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీకైనట్టు గుర్తించారు. ఓ ఇంజినీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్ విద్యార్థుల వాట్సాప్ గ్రూపుల్లో ప్రశ్నాపత్రానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలను షేర్ చేసినట్టు తేల్చారు. పరీక్షలోనూ అవే ప్రశ్నలు వచ్చినట్టు గుర్తించారు. ఈ క్రమంలోనే గుర్తు తెలియని వ్యక్తి నుంచి యూనివర్సిటీకి, ఇంజినీరింగ్ కళాశాలల డైరెక్టర్లకు ఫిర్యాదు మెయిల్ వచ్చింది. ఆ ఫిర్యాదు ఆధారంగా యూనివర్సిటీ అధికారులు అంతర్గత విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ తృప్తా ఠాకూర్ ఆదేశాలతో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేశారు.వారు సంబంధిత వ్యక్తులను విచారించడంతో పాటు ప్రశ్నాపత్రాల తయారీ, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఓ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ పరీక్షకు ముందే ప్రశ్నాపత్రాన్ని కొంతమంది విద్యార్థులకు చేరవేసినట్టు నిర్ధారణకు వచ్చారు. విచారణ నివేదిక ఆధారంగా యూనివర్సిటీ కఠిన చర్యలు తీసుకుంది. ముందుగా లీకైనట్టు నిర్ధారణ అయిన పరీక్షలను రద్దు చేసింది. ఈ నిర్ణయంతో యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న సుమారు 12 ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులపై ప్రభావం పడింది.

### ఆగస్టు మూడో వారంలో పరీక్షలు

ఈ ఘటనపై యూటీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ వీకే పటేల్ మాట్లాడుతూ... రెండు సబ్జెక్టుల ప్రశ్నపత్రాలు లీకైనట్టు నిర్ధారణ అయ్యిందని తెలిపారు. రద్దు చేసిన పరీక్షలను మళ్లీ నిర్వహిస్తామని చెప్పారు. ఆగస్టు మూడో వారంలో ఈ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించారు. మరోవైపు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ తృప్తా ఠాకూర్ కీలక విషయాలను వెల్లడించారు. ఓ పరీక్షా పేపర్ లీక్‌పై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టామని, అందులో నిజాలు బయటపడిన తర్వాత చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆ పరీక్షకు హాజరైన 22 మంది విద్యార్థుల పేపర్లను రద్దు చేసినట్టు చెప్పారు.అయితే విచారణలో అదే ప్రొఫెసర్ మరో ప్రశ్నాపత్రం తయారీ ప్రక్రియలో కూడా భాగస్వామిగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఆ పరీక్షపై ఫిర్యాదు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా రద్దు చేసినట్టు వెల్లడించారు. పేపర్ లీక్‌కు కారణమైన ప్రొఫెసర్‌పై కఠిన చర్యలు తీసుకున్నట్టు యూనివర్సిటీ తెలిపింది. పరీక్షలకు సంబంధించిన అన్ని విధుల నుంచి ఏడేండ్ల పాటు ఆయనపై నిషేధం విధించింది. అలాగే సంబంధిత కళాశాలకు కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఘటనపై తీవ్రంగా స్పందించిన యూనివర్సిటీ పరీక్షల పారదర్శకత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసింది.

# సీజేపీ ఆందోళనపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా ఏడాది పాటు నిర్బంధం చేందుకు ఢిల్లీ పోలీసులకు ప్రత్యేక అధికారాన్ని కల్పించింది. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ను లెఫ్టినెంట్ గవర్నర్ గురువారం విడుదల చేశారు. దీంతో ఢిల్లీలో నిరసనలో పాల్గొన్న వారితో పాటు, నిరసనల అనంతరం తిరిగి వస్తున్న వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ప్రారంభించారు. అయితే ఇది ఒక సాధారణ చర్య మాత్రమేనని పోలీసులు తెలిపారు. అణచివేతకు ముమ్మరమైన చర్యలుఢిల్లీలో కొనసాగుతున్న నిరసనలను అణచివేసేందుకు ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఇప్పటికే సెంట్రల్ ఢిల్లీలో నిలిపివేసిన ఇంటర్నెట్ సేవలు ఇంకా పునరుద్ధరించలేదు. వరుసగా రెండో రోజూ 16 మెట్రో స్టేషన్లను మూసివేశారు. అంతేకాక ఢిల్లీలోని ఓ ముఖ్యమైన వాణిజ్య కేంద్రమైన కన్నాట్ ప్లేస్‌లో దుకాణాలను మూసివేయాలని కేంద్రం నిర్ణయించింది. గురువారం ఉదయం 6.30 గంటల నుంచే దుకాణాలను మూసి ఉంచాలని బీజేపీ పాలిత మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశించింది. జనపథ్‌లోని చాలా దుకాణాలు అప్పటికే మూతపడ్డాయి. సాయంత్రం 4 గంటల నుంచి ఆ ప్రాంతంలో ఆంక్షలు విధించారు. జంతర్ మంతర్ నుంచి 1.5 కిలోమీటర్ల వరకూ మొబైల్, ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేశారు. అర్ధరాత్రి 12 గంటల వరకు ఆ ఆంక్షలు అమలులో ఉంటాయని పోలీసులు తెలిపారు.అదే విధంగా నగరంలోని అన్ని ప్రధాన రహదారులపై భారీ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దేశ రాజధానిలో బారికేడ్లు, భద్రతా సిబ్బందితో నిండిపోయాయి. మరోపక్క జంతర్‌మంతర్ వద్ద ఆందోళన ప్రదేశంలో విద్యార్థులు, యువ నిరసనకారులకు మద్దతు పెరుగుతోంది. ఒక్కసారిగా పదివేల మందికి పైగా యువత , విద్యార్థులు అక్కడికి తరలిరావడంతో కేంద్ర ఎత్తుగడలన్నీ తలకిందులవుతున్నాయి. రైతుల సమ్మె సమయంలోనూ ప్రభుత్వం ఇలాంటి ఎత్తుగడలకే ప్రయత్నించింది. సీజేపీపై ఎన్ఐఏ విచారణకు సంఘ్‌పరివార్ పిటిషన్‌సీజేపీ చేపట్టిన నిరసనపై ఎన్ఐఏ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ సంఘ్ పరివార్ మద్దతుదారులు ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేశారు. అయితే ఈ పిటిషన్ అత్యంత అనుమానాస్పదంగా ఉందని ఈ సందర్భంగా సీజేపీ పేర్కొంది. "ఈ ప్రభుత్వ చేతుల్లో ఆయుధాలుగా మారడానికి న్యాయస్థానాలు అనుమతించవద్దని మేము విజ్ఞప్తి చేస్తున్నాం.

యువతరం మొత్తం వారి వైపే చూస్తోంది. సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై దాఖలైన ఒక సాధారణ పిటిషన్ కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుతో ప్రభుత్వం ఆయనను బలవంతంగా ఆస్పత్రిలో చేర్చి నిర్బంధించేందుకు ఉపయోగించుకుంది. అది నిరసనను మరింతగా రెచ్చగొట్టింది. నిరసనకారులతో చర్చలు జరపడానికి బదులుగా, ప్రభుత్వం ఈ పిటిషన్‌ను, న్యాయస్థానాన్ని ఉపయోగించి నిరసనకారులను, విద్యార్థులను, యువతరాన్ని రాక్షసులుగా చిత్రీకరిస్తోంది. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇటువంటి దుర్మార్గపు, కుటిలమైన కుట్రలో న్యాయస్థానాన్ని భాగస్వామిగా చేయకూడదు. సంస్థలపై విశ్వాసం ముఖ్యం. వాటిని ఏ విధంగానూ రాజకీయీకరించవద్దు. ఆయుధాలుగా వాడుకోవద్దు" అని కోరింది.చర్చలు తటస్థ వేదిక వద్ద జరగాలి?సీజేపీ ఆందోళన ఉధృతం కావడంతో ప్రభుత్వం నిరసనకారులను చర్చల కోసం కేంద్ర మంత్రి జెపి నడ్డా కార్యాలయానికి ఆహ్వానించింది. అయితే, తటస్థ వేదిక వద్దకు ఆహ్వానిస్తే మాత్రమే చర్చల్లో పాల్గొంటామని చెబుతూ సీజేపీ ఆ ఆహ్వానాన్ని తిరస్కరించింది. మరోపక్క సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన దీక్ష 26వ రోజుకు చేరుకుంది. అదే విధంగా సీజేపీ చేపట్టిన ఆందోళన 34వ రోజూ కొనసాగింది. మహిళా సంఘాలు, సీఐటీయూ నాయకులు వీరి నిరసనకు తమ మద్దతును తెలియజేయడానికి జంతర్ మంతర్‌కు చేరుకున్నారు.

జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబుబా ముఫ్తీ, బాలీవుడ్ నటి హుమా ఖురేషీ సంఘీభావం తెలిపారు. సినీ నటులు ఆలియా భట్, షారుక్ ఖాన్, మాధవన్, కరీనా కపూర్, ఈషా రెబ్బ, క్రికెటర్లు శిఖర్‌దావన్, యువరాజ్ సింగ్, ఒలింపిక్ స్వర్ణ విజేత అభినవ్ బింద్రా సోషల్ మీడియా వేదికగా ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో రెండు గంటల పాటు మౌన దీక్ష చేపట్టారు. ?నీట్ పేపర్ లీక్ తరువాత ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులను ప్రతిపక్ష నేతలు స్మరించుకుని నివాళి అర్పించారు. ?కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి : అభిజీత్ దీప్కే? కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని ప్రధాని మోడీని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం మరోసారి కోరారు. కేంద్రం స్పందించని పక్షంలో ఈ రాజీనామాల పర్వం ప్రధాని మోడీ వరకూ చేరుతుందని వ్యాఖ్యానించారు. ?

ఢిల్లీలో మెట్రో స్టేషన్ల మూసివేత.. జోక్యం చేసుకోవాల్సి వస్తుందన్న సుప్రీంకోర్టుఢిల్లీలో పలు మెట్రో స్టేషన్లను మూసివేయడంపై సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలతో పాటు సుప్రీంకోర్టుకు వచ్చే న్యాయవాదులు, వ్యాజ్యదారులు, కోర్టు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మధ్యాహ్నంలోగా పరిస్థితి సరిదిద్దకపోతే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సుప్రీంకోర్టు న్యాయవాదులు నిరసన ర్యాలీనీట్ పేపర్ లీక్ అక్రమాలపై సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా సుప్రీంకోర్టు న్యాయవాదులు నిరసన ర్యాలీ చేపట్టారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, రాజ్యాంగాన్ని కాపాడండి" అనే నినాదంతో సుప్రీం కోర్టు ఆవరణలో రాజ్యాంగ పీఠిక పఠనం చేశారు. విద్యార్థుల ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరిస్సా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎస్.మురళీధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వికాస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.?

### బెదిరింపుల పర్వం

కేంద్రం నియంత్రణలో ఉన్న ఢిల్లీ పోలీసులు, ఇతర రాష్ట్రాల బలగాలు నిరసనలో పాల్గొంటున్న విద్యార్థులను బెదిరింపులకు గురిచేస్తున్నాయి. నిరసనను అణచివేయడానికి భద్రతా బలగాలతో పాటు సంఘ్ పరివార్ గూండాలూ చేతులు కలిపారు. నిరసనకారులపై పోలీసులు లాఠీలను ఝుళిపిస్తున్నారు. నిరసనకారుల వలే వెళ్లి వారి మధ్యలో చొరబడి సమస్యలు సృష్టించడానికి సంఘ్ పరివార్ కూడా ప్రయత్నించింది. నిరసనకారులే వాహనాలను ధ్వంసం చేసినట్లు కనిపించేలా చేసేందుకు పోలీసులే నిరసన ప్రదేశమైన జంతర్ మంతర్ సమీపంలోకి ఒక పాడుబడిన కారును తీసుకువచ్చారు. నిరసనకారులకు తెలియకుండా వారి చిత్రాలను తీయడానికి ఢిల్లీ పోలీసులు మెటా గ్లాసెస్‌ను సైతం ఉపయోగించారు. నిరసనలో పాల్గొన్న వారి పాస్‌పోర్ట్‌లను రద్దు చేయడానికి కూడా చర్యలు ప్రారంభించారు. అలాగే ముంబయిలో జరిగిన ఆందోళనలో విద్యార్థులు, యువతపై ఏకంగా డ్రగ్స్ కేసు పెడతామని పోలీసులు బెదిరించారు.

### నేడు దేశవ్యాప్త ఆందోళనలకు సీజేపీ పిలుపు

నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న సీజేపీ, విద్యార్థి సంఘాలు నేడు దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చాయి. ఇటీవల జంతర్‌మంతర్–పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ సూచించింది.

# స్తంభించిన పార్లమెంట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళనను కొనసాగించాయి. దీంతో సభను తొమ్మిది నిమిషాల్లోనే మధ్యాహ్నం రెండు గంటలకు ప్యానెల్ స్పీకర్ దిలీప్ సైకియా వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో అదే పరిస్థితి నెలకొంది. దీంతో సభను మూడు నిమిషాల్లో ప్యానెల్ స్పీకర్ సైకియా నేటికి వాయిదా వేశారు. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎస్‌పి అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

రాజ్యసభలో కూడా ప్రతిపక్షాలు విద్యార్థులపై అణచివేత, లాఠీచార్జ్ అంశంపై చర్చించాలని పట్టుపట్టాయి. కానీ చైర్మె న్ సిపి రాధాకృష్ణన్ అందుకు అంగీకరించలేదు. గందరగోళ నేపథ్యంలో సభను ఏడు నిమిషాల్లోనే మధ్యాహ్నం 12 గంటలకు వరకు వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభను రెండు నిమిషాల్లోనే మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళనతో 39 సెకన్లలోనే సభను డిప్యూటీ చైర్మె న్ హరివంశ్ నారాయణ్ సింగ్ మధ్యాహ్నం మూడు గంటలకు వాయిదా వేశారు అనంతరం ప్రారంభమైన సభలో రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. అధికార, ప్రతిపక్షాల నిరసనల మధ్య సభను ఒక్క నిమిషంలోనే నేటికి వాయిదా వేశారు.

ప్రధాని మోడీకి కౌంటర్

అయితే ప్రధాని మోడీ ట్వీట్‌పై లోకసభ ప్రతిపక్ష నేత సీజేపీ గట్టి కౌంటర్ ఇచ్చాయి. విద్యార్థుల జీవితాలను దెబ్బ తీసింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఆరోపించాయి. ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్‌పై రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నేరానికి పాల్పడిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మరోవైపు సీజేపీ కూడా మోడీ ప్రకటనపై దీటుగా స్పందించింది. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతక బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలని పేర్కొంది. విద్యార్థులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. తమ డిమాండ్స్ నెరవేర్చే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది.

పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్షాలు ఆందోళన

విద్యార్థులపై పోలీసుల క్రూరత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. గురువారం పార్లమెంట్ ఆవరణంలో మకర ద్వారం ఎదురుగా ప్రతిపక్ష ఎంపిలు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, ప్రతిపక్షనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఎస్‌పీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఎస్‌పి ఎంపి రాంగోపాల్ యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్, ఎన్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే, జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాడుతూ దేశ యువత ఏ విజయం సాధించినా తన ఖాతాలో వేసుకునే ప్రధాని.. విద్యార్థులపై దాడులకు కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులను తాను ఎంతో ప్రేమగా చూసుకుంటానని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టే ప్రధాని మోడీ వారిపై బాష్పవాయువు ప్రయోగించి లాఠీచార్జీ చేయించారని విమర్శించారు. వాళ్లు ఉగ్రవాదులు కాదని, ఆందోళన చేస్తున్న వారిపై బాష్పవాయువు ప్రయోగించారని, ఇష్టమొచ్చినట్లుగా లాఠీలతో కొట్టారని ప్రియాంకా మండిపడ్డారు. ఇదేం ప్రజాస్వామ్యం..? అని ప్రశ్నించారు. క్రీడల్లో పతకాలు సాధిస్తే తనవల్లే వచ్చిందంటూ మోదీ ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకుంటారని, శాస్త్రవేత్తలు అంగారకుడిపైకి వెళ్లినా, రాకెట్లు ప్రయోగించినా వాటిని తన ఖాతాలోనే వేసుకుంటారని ఆరోపించారు. ప్రధాని మోడీ హయాంలో దాదాపు 152 పేపర్ లీకేజీలు జరిగాయని, వాటికి బాధ్యులెవరు..? అని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఒక నూతన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు ఒంటరివారు కాదు మేం వాళ్లతో ఉన్నాం

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా విపక్షాలు వ్యూహరచన చేస్తున్నాయి. ఈ మేరకు దిల్లీలోని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నివాసంలో ఇండి కూటమి ఎంపీలు సమావేశమయ్యారు. పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై రాహుల్ దిశానిర్దేశం చేశారు. అనంతరం నేతలంతా గాంధీ స్మృతి కేంద్రం వద్దకు చేరుకొని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నివాళు లు అర్పించారు. అంతకుముందు కాంగ్రెస్ నేతలు ప్రయాణిస్తున్న బస్సును మార్గమధ్యలోనే పోలీసులు ఆపివేశారు. ఈ సమయంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వల్ల ఆత్మహత్య చేసుకున్న వారికి నివాళులు అర్పించేందుకు గాంధీ స్మృతివనం వద్దకు వెళ్లాలని నిర్ణయించామని చెప్పారు. మొదట ఇండియా గేట్ వద్దకు వెళ్లాలని భావిస్తే పోలీసులు అనుమతి నిరాకరించారని తెలిపారు. విద్యార్థులు ఒంటరివారు కాదన్న రాహుల్ వారితో తామంతా ఉన్నామని పేర్కొ న్నారు. విద్యార్థుల డిమాండ్లకు ఇండి కూటమి సంపూర్ణ మద్దతు ఉందని ప్రకటిం చారు. మరోవైపు ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు రాహుల్ గాంధీ నివాసం చుట్టుపక్కల బందోబస్తు పెంచారు. మంగళవారం ప్రధాని మోదీ నివాసం వద్ద మెరుపు ధర్నాను దృష్టిలో పెట్టుకొని పోలీసులు భద్రతను పెంచినట్టు తెలుస్తోంది.

# మరో ప్రశ్నాపత్రం లీక్

- అంగట్లో మిషన్ లెర్నింగ్ ఫర్ ఐఓటీ, ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్‌థియరీ ప్రశ్నాపత్రాలు
- రెండు పరీక్షలు రద్దు
- వేలాది మంది విద్యార్థులపై ప్రభావం!
- జనసంబంధిత ప్రొఫెసర్‌పై వేటు




డెహ్రాడూన్ - సూర్యవాస్తవం

దేశంలో వరుసగా వెలుగుచూస్తున్న పేపర్ లీక్ ఘటనలు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్న వేళ.. ఉత్తరాఖండ్‌లో మరో పేపర్ లీక్ ఉదంతం బయటపడింది. పరీక్షలకు నెల రోజుల ముందే ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షలో అవే ప్రశ్నలు వచ్చినట్టు తెలియడంతో ఉత్తరాఖండ్ టెక్నికల్ యూనివర్సిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రెండు ఇంజినీరింగ్ సెమిస్టర్ పరీక్షలను రద్దు చేస్తున్నట్టు ప్రకటిం చింది. డెహ్రాడూన్‌లోని వీర్ మాధో సింగ్ భండారీ ఉత్తరాఖండ్ టెక్నికల్ యూనివర్సిటీ (యూటీయూ) పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు రాసిన సెమిస్టర్ పరీక్షల్లో రెండు సబ్జెక్టుల ప్రశ్నాపత్రాలు ముందుగానే బయటకు వచ్చినట్టు తేలింది. దీంతో యూనివర్సిటీ అధికారులు అప్రమత్తమై విచారణ చేపట్టారు. మిషన్ లెర్నింగ్ ఫర్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎంఎల్ టీ), ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్ థియరీ సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీకైనట్టు గుర్తించారు. ఓ ఇంజినీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్ విద్యార్థుల వాట్సాప్ గ్రూపుల్లో ప్రశ్నాపత్రానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలను షేర్ చేసినట్టు తేల్చారు. పరీక్షలోనూ అవే ప్రశ్నలు వచ్చినట్టు గుర్తించారు. ఈ క్రమంలోనే గుర్తు తెలియని వ్యక్తి నుంచి యూనివర్సిటీకి, ఇంజినీరింగ్ కళాశాలల డైరెక్టర్లకు ఫిర్యాదు మెయిల్ వచ్చింది. ఆ ఫిర్యాదు ఆధారంగా యూనివర్సిటీ అధికారులు అంతర్గత విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ తృప్తా ఠాకూర్ ఆదేశాలతో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేశారు.వారు సంబంధిత వ్యక్తులను విచారించడంతో పాటు ప్రశ్నాపత్రాల తయారీ, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఓ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ పరీక్షకు ముందే ప్రశ్నాపత్రాన్ని కొంతమంది విద్యార్థులకు చేరవేసినట్టు నిర్ధారణకు వచ్చారు. విచారణ నివేదిక ఆధారంగా యూనివర్సిటీ కఠిన చర్యలు తీసుకుంది. ముందుగా లీకైనట్టు నిర్ధారణ అయిన పరీక్షలను రద్దు చేసింది. ఈ నిర్ణయంతో యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న సుమారు 12 ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులపై ప్రభావం పడింది.

**ఆగస్టు మూడో వారంలో పరీక్షలు**

ఈ ఘటనపై యూటీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ వీకే పటేల్ మాట్లాడుతూ... రెండు సబ్జెక్టుల ప్రశ్నపత్రాలు లీకైనట్టు నిర్ధారణ అయ్యిందని తెలిపారు. రద్దు చేసిన పరీక్షలను మళ్లీ నిర్వహిస్తామని చెప్పారు. ఆగస్టు మూడో వారంలో ఈ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉందని వెల్లడించారు. మరోవైపు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ తృప్తా ఠాకూర్ కీలక విషయాలను వెల్లడించారు. ఓ పరీక్షా పేపర్ లీక్‌పై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టామని, అందులో నిజాలు బయటపడిన తర్వాత చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆ పరీక్షకు హాజరైన 22 మంది విద్యార్థుల పేపర్లను రద్దు చేసినట్టు చెప్పారు.అయితే విచారణలో అదే ప్రొఫెసర్ మరో ప్రశ్నాపత్రం తయారీ ప్రక్రియలో కూడా భాగస్వామిగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఆ పరీక్షపై ఫిర్యాదు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా రద్దు చేసినట్టు వెల్లడించారు. పేపర్ లీక్‌కు కారణమైన ప్రొఫెసర్‌పై కఠిన చర్యలు తీసుకున్నట్టు యూనివర్సిటీ తెలిపింది. పరీక్షలకు సంబంధించిన అన్ని విధుల నుంచి ఏడేండ్ల పాటు ఆయనపై నిషేధం విధించింది. అలాగే సంబంధిత కళాశాలకు కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఘటనపై తీవ్రంగా స్పందించిన యూనివర్సిటీ పరీక్షల పారదర్శకత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసింది.

## సంపాదకీయం

### బీజేపీ గేమ్‌లో సీజేపీ





ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వెలుపల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ధర్నా, ఆందోళన సందర్భంగా ఆయన గాయపడటం జాతీయ రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా మీడియా దృష్టిని ఆకర్షించడమే కాకుండా, అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయి వాగ్వాదానికి కారణమైంది. అయితే,పైకి కనిపించే ఈ రాజకీయ నిరసన వెనుక అత్యంత సంక్లిష్టమైన వ్యూహాత్మక రాజకీయ కోణం ఉందనే చర్చ ఇప్పుడు రాజకీయ పరిశీలకుల్లో జోరుగా సాగుతోంది.ప్రస్తుతం దేశంలో తీవ్రరూపం దాల్చుతున్న సిజెపి ఆందోళనలు, కాక్రోచ్‌ల ఉద్యమం వంటి తీవ్రమైన ప్రజా ఆగ్రహ ఉద్వేగాలను పక్కదారి పట్టించడానికి లేదా వాటి ఉధృతిని తగ్గించడానికి ఈ ధర్నా ఒక సేఫ్టీ వాల్వ్‌లా ఉపయోగపడిందనే వాదన ప్రధానంగా వినిపిస్తోంది. ప్రజా సమస్యలపై జరుగుతున్న ఈ ఉగ్ర పోరాటాల తీవ్రతను కప్పిపుచ్చేందుకు, ప్రజల మరియు మీడియా దృష్టిని పూర్తిగా రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన వైపు మళ్లించేందుకు ఇదొక చక్కటి వ్యూహంగా అమలు చేశారని భావిస్తున్నారు. తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు ఇలాంటి నాటకీయ పరిణామాలు దోహదపడతాయని భావిస్తున్నారు. ఈ పరిణామం ద్వారా అధికార పక్షానికి ఒక రకమైన వ్యూహాత్మక ప్రయోజనం చేకూరినట్లు కనిపిస్తోంది. సున్నితమైన ఉద్యమాల నుంచి దృష్టిని వేరే వైపు మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ధర్నా ఒక కంట్రోల్డ్ ఆపోజిషన్ వ్యూహంలో భాగమనే అనుమానాలు బలపడుతున్నాయి. రాహుల్ గాంధీకి తగినంత స్పేస్ ఇవ్వడం ద్వారా అసలు సమస్యల మూలాలను తెరవెనుకకు నెట్టి, కేవలం వ్యక్తిగత లేదా పార్టీ కేంద్రీకృత అంశాలపై చర్చ జరిగేలా చూడటంలో బీజేపీ వ్యూహం సఫలమైందనే చెప్పాలి.రాహుల్ గాంధీకి ఈ స్థాయిలో నిరసన తెలిపేందుకు, మీడియాలో భారీ స్పేస్ ఆక్రమించేందుకు అధికార బీజేపీయే వ్యూహాత్మకంగా అవకాశం కల్పించిందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఏదీ యాదృచ్ఛికంగా జరగదనే నానుడికి తగినట్లుగా, కాంగ్రెస్ అగ్రనేతను ఒక పావులా వాడుకుని పెద్ద ఎత్తున ప్రజా దృష్టిని వేరే అంశాల వైపు మళ్లించే ప్రయత్నం జరిగిందన్న భావన వ్యక్తమవుతోంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ హై-వోల్టేజ్ ఆందోళనను అధికార పక్షం తమకు అనుకూలమైన ఒక వ్యూహాత్మక ఆయుధంగా మలచుకుందనే అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో బలపడుతున్నాయిమీడియా దృష్టిని పూర్తిగా మోదీ నివాస ఆందోళన , రాహుల్ గాంధీ గాయం చుట్టూ కేంద్రీకరించడం ద్వారా, దేశవ్యాప్తంగా ఊపందుకుంటున్న ఇతర ప్రజా ఉద్యమాల వేగం ఆకస్మికంగా నెమ్మదించింది. మీడియాలో ప్రధాన హెడ్‌లైన్స్ అన్నీ రాహుల్ ధర్నా గురించే రావడంతో, కాక్రోచ్‌ల ఉద్యమం, సిజెపి ఆందోళనల తీవ్రత కొంతమేర కిందికి దిగివచ్చింది. ఇది అధికార పార్టీకి వ్యూహాత్మకంగా అతిపెద్ద ఊరటనిచ్చే అంశంగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ మొత్తం వ్యూహంలో కాంగ్రెస్ పార్టీ తాము ఒక పెద్ద పోరాటం చేశామని భావిస్తున్నప్పటికీ, వాస్తవానికి అది అధికార పార్టీ వ్యూహంలో భాగస్వామ్యం కావడమేనని విమర్శకులు ఎత్తిచూపుతున్నారు. బీజేపీ సర్కార్‌ను ఇరుకున పెట్టాలని భావించిన రాహుల్ గాంధీకి స్పేస్ దక్కినప్పటికీ, దానివల్ల అసలు ప్రజా సమస్యల తీవ్రత నీరుగారిపోయింది. ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాల నుంచి దృష్టిని మళ్లించే డెకాయ్ రాజకీయాలకు కాంగ్రెస్ మరోసారి బలయ్యిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రధాని నివాసం వెలుపల రాహుల్ గాంధీ చేసిన ధర్నా , ఆ సందర్భంగా జరిగిన పరిణామాలు కేవలం ఒక సాధారణ నిరసన ప్రదర్శన మాత్రమే కాదని, ఇదొక పెద్ద రాజకీయ మైండ్ గేమ్‌గా స్పష్టమవుతోంది. తీవ్రమైన ప్రజా ఉద్యమాలను నీరుగార్చేందుకు అధికార పక్షం అందించిన సేఫ్టీ వాల్వ్ స్పేస్‌ను కాంగ్రెస్ వాడుకోవడం ద్వారా, తాత్కాలిక రాజకీయ లబ్ధి పొందినట్లు కనిపించినా దీర్ఘకాలికంగా మాత్రం క్షేత్రస్థాయి ఉద్యమాల తీవ్రత దెబ్బతిన్నదనేది ఎక్కువ మంది భావన.

### డీఆర్‌డీఓ మరో ఘనత..

# 'కుశ' క్షిపణి ప్రయోగం విజయవంతం

- విజయవంతంగా 'కుశ' క్షిపణి తొలి ప్రయోగం
- ఒడిశా తీరంలో పరీక్ష నిర్వహించిన డీఆర్‌డీఓ
- సుదూర గగనతల లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం
- రక్షణ రంగంలో ఇదొక మైలురాయి అన్న రాజ్‌నాథ్ సింగ్
- విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని వెల్లడి



**ఒడిశా- సూర్య వాస్తవం :** రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సుదూర లక్ష్యాలను ఛేదించగల 'కుశ' క్షిపణి తొలి ప్రయోగాన్ని గురువారం విజయవంతంగా నిర్వహించింది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఈ పరీక్షను చేపట్టినట్లు డీఆర్‌డీఓ వర్గాలు వెల్లడించాయి. గగనతలంలో అత్యంత వేగంగా, ఎత్తులో ప్రయాణించే ఎలక్ట్రానిక్ లక్ష్యాన్ని అనుకరించి ఈ పరీక్ష నిర్వహించగా, 'కుశ' క్షిపణి దానిని విజయవంతంగా అడ్డగించిందని డీఆర్‌డీఓ ఒక ప్రకటనలో తెలిపింది. యుద్ధ విమానాలు, క్షిపణులు, మానవరహిత వైమానిక వాహనాలు (ఖూఎ), శత్రువులకు చెందిన భారీ విమానాలను కూడా సుదూరంలోనే నాశనం చేయగల సత్తా ఈ క్షిపణి వ్యవస్థకు ఉంది. 'ప్రాజెక్ట్ కుశ'లో భాగంగా భారత వాయుసేన, నౌకాదళం కోసం ఈ క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 80 కిలోమీటర్ల రేంజ్ ఎంఆర్-శామ్, 400 కిలోమీటర్ల రేంజ్ ఎస్-400 వ్యవస్థల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని 'కుశ' భర్తీ చేయనుంది. ఇప్పటికే వాయు రక్షణ వ్యవస్థలో ఉన్న బరాక్-8, ఎస్-400, ఆకాశ్ క్షిపణులకు ఇది అదనపు బలంగా నిలవనుంది. 'కుశ' క్షిపణి విజయవంతం కావడం భారత రక్షణ పరిశోధన రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇలాంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేయగల సామర్థ్యం కేవలం కొన్ని దేశాలకే ఉందని గుర్తుచేశారు. ఈ విజయంతో ఇలాంటి వ్యవస్థల కోసం విదేశాలపై ఆధారపడాల్సిన అవసరం తప్పుతుందని, ఇది దేశ వాయు రక్షణ సామర్థ్యంలో ఒక పెద్ద ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ క్షిపణికి సంబంధించిన రాడార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సహా అన్ని భాగాలను డీఆర్‌డీఓ, దేశీయ పరిశ్రమలు కలిసి అభివృద్ధి చేశాయి. రక్షణ శాఖ కార్యదర్శి, డీఆర్‌డీఓ ఛైర్మన్ రాజేష్ కుమార్ సింగ్ ఈ ప్రయోగాన్ని పర్యవేక్షించి, శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు.

# 'ఏపీ అస్త్రం' ఆవిష్కరణ..

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొనేందుకు పోలీసింగ్‌లో టెక్నాలజీ వినియోగం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. కేవలం టెక్నాలజీని అందిపుచ్చుకోవడమే కాకుండా, పోలీసు వ్యవస్థ నిర్మాణాన్నే పునః సమీక్షించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. భవిష్యత్ పోలీసింగ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ లిటరసీ ఆధారంగా నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని చంద్రబాబు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. 2001లోనే తాను ఫ్యూచర్ పోలీసింగ్ వర్క్‌షాప్ నిర్వహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, అప్పటితో పోలిస్తే నేడు సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు పెరిగాయన్నారు. వీటిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పోలీసు వ్యవస్థ పెంపొందించుకోవాలని సూచించారు.

పోలీసుల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు వారి నైపుణ్యాలను పెంచడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐల అనుభవాన్ని గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి కీలక బాధ్యతలు అప్పగించాలన్నారు. ఇందుకోసం సోషల్ మీడియా, సైబర్ నేరాలు, గంజాయి-డ్రగ్స్ నిర్మూలన, మహిళలపై నేరాల నియంత్రణ, కన్విక్షన్ రేటు పెంపు వంటి అంశాల్లో ప్రత్యేక సర్టిఫికేషన్ కోర్సులను ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ప్రతి పోలీసు సిబ్బందికి డిజిటల్ లిటరసీ తప్పనిసరి అని, పోలీసు ఉన్నతాధికారులు కూడా నిపుణులతో సంప్రదింపులు జరుపుతూ కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. నేరం చేసిన వారికి వేగంగా శిక్షలు పడేలా దర్యాప్తు వ్యవస్థ పనిచేస్తేనే నేరస్థుల్లో భయం పుడుతుందని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ముందస్తు ప్రణాళికలు, సమర్థవంతమైన దర్యాప్తు కీలకమన్నారు. ఈ సందర్భంగా ఏపీ పోలీస్ వెబ్‌సైట్, ధర్మ యాప్‌ను కూడా సీఎం ఆవిష్కరించారు. రోడ్ సేఫ్టీ, క్రౌడ్ మేనేజ్‌మెంట్ సహా 8 అంశాలపై ఏపీ పోలీసులు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, విట్ యూనివర్సిటీలతో ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్నారు. ఫోరెన్సిక్, డాగ్ స్క్వాడ్ విభాగాలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, హోం సెక్రటరీ కుమార్ విశ్వజిత్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ అధికారులు, జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ పునరుద్ధరణ పనుల వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీలో గడిపారు. పనులకు సంబంధించి పురోగతిపై వర్కింగ్ ఏజెన్సీతో కూలంకషంగా మాట్లాడారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పనులు యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతి, మండలి కార్యదర్శి నరసింహచారిని ఆదేశించినట్టు సమాచారం. అసెంబ్లీ, మండలి మధ్యలో సెంట్రల్ హాల్ పనులు సైతం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆ పక్కనే ఉన్న కారిడార్‌ను పరిశీలించారు. ఈ నెలాఖరులోగానీ, ఆగస్టు మొదటి వారంలోగాని శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈలోగానే పునరుద్ధరణ పనులు పూర్తిచేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ తరహా ప్రమాణాలకు అనుగుణంగా హెరిటేజ్ భవనంగా అసెంబ్లీని తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, జైవీర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో చిట్‌చాట్ చేశారు.

# 12 ఏళ్లుగా రూ.12 వేల జీతమే..

## - ఎంపీఈవోల ఆవేదన



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** పన్నెండేళ్లుగా కేవలం రూ.12 వేల వేతనంతోనే విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడం లేదని మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (ఎంపీఈవో) అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అనంతపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తమను వివిధ ప్రాంతాలకు బదిలీ చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయినా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించినప్పటికీ, రెండేళ్లు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీఈవోలకు గౌరవప్రదమైన వేతనాలు అమలు చేయాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళా ఎంపీఈవోలకు చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# రాజకీయ కక్ష సాధింపుకే అప్పలరాజుపై కేసు నమోదు

## - వైసీపీ నేతలు



**అనంతపురం సిటీ - సూర్య వాస్తవం:** మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ నాయకులు ఆరోపించారు. అనంతపురంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ, సాధారణ రోడ్డు ప్రమాదానికి వర్తించే చట్టాల స్థానంలో నేరపూరిత హత్య కేసు నమోదు చేయడం చట్ట విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా చట్టాలు మారవని, రాజ్యాంగం ప్రకారమే పోలీసులు వ్యవహరించాలని వారు సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనై పోలీసులు వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అణచివేతలతో ప్రజల స్వరాన్ని అరికట్టలేరని, బీసీల ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేరని పేర్కొన్నారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు రాజకీయంగా ఎదుగుతున్నందుకే ఆయనపై కక్షసాధింపు చర్యలు చేపట్టారని ఆరోపించారు. అప్పలరాజు కుమారుడు ఆరవ్‌కు సంబంధించిన రోడ్డు ప్రమాద ఘటనలో ఆయనకు సంబంధం లేకపోయినా కుట్రపూరితంగా కేసులో ఇరికించారని అన్నారు. వెంటనే అప్పలరాజును విడుదల చేసి నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో మాజీ బెస్త కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్సార్సీపీ రాయలసీమ జోనల్ అధికార ప్రతినిధి కె.వి. రమణ, వైఎస్సార్సీపీ బెస్త సాధికార కమిటీ జిల్లా నాయకులు కే. శ్రీనివాసులు, సీమ సురేష్, బెస్త శ్రీరాములు, బెస్త గుణ, బెస్త లక్ష్మీపతి, బెస్త ముఖేష్ పాల్గొన్నారు.

# తరిమెల నాగిరెడ్డి 50వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - ఐఎఫ్‌టీయూ నాయకుల పిలుపు

## - గుంతకల్‌లో 28న అమరవీరుల సంస్మరణ సభ



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఐఎఫ్‌టీయూకు అను బంధంగా ఉన్న హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో ఈ నెల 28న గుంతకల్‌లో నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ సభతో పాటు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 50వ వర్ధంతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షులు కామ్రేడ్ దావీద్, కార్తీక్, బళ్లారి బైపాస్ ఎస్టేట్ హమాలీ కార్మికుల మేస్త్రీలు రామిరెడ్డి, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు. హమాలీ కార్మికుల సమక్షంలో కరపత్రాలను విడుదల చేసి, ఈ నెల 28న గుంతకల్‌లో జరిగే సభకు కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం, కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ఆశయాలను నేటి తరానికి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# వైద్యమో... రామచంద్రా..!




## - జిల్లాలో పడకేసిన ప్రభుత్వ వైద్య సేవలు

**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం**

జిల్లా సర్వజన ఆసుపత్రిలో కనీస మౌలిక వసతుల కొరత కారణంగా రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో స్ట్రెచర్లు, వీల్‌చైర్లు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో రోగుల బంధువులే వారిని చేతుల మీదగా లేదా దొరికిన స్ట్రెచర్లపై వివిధ వార్డులకు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆసుపత్రిలో స్ట్రెచర్లు అందుబాటులో లేకపోయినా, అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది లేదా వార్డు బాయ్స్ స్పందించడం లేదని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది సహాయం కోసం ఎదురుచూడలేని పరిస్థితుల్లో బంధువులే అన్ని బాధ్యతలు తీసుకోవాల్సి వస్తోందని వారు చెబుతున్నారు.

మరోవైపు, సరైన విద్యుత్ సరఫరా లేకపోవడం లేదా పవర్ బ్యాకప్ సక్రమంగా పని చేయకపోవడంతో అత్యవసర చికిత్సలు కూడా మొబైల్ ఫోన్ టార్చ్‌ల వెలుతురులో అందిస్తున్న సంఘటనలు తరచూ ఇక్కడ చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఇది ప్రభుత్వ ఆసుపత్రిలోని మౌలిక వసతుల లోపాలను స్పష్టంగా ప్రతిబింబిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అనంతపురం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో తరచూ ఇలాంటి సమస్యలపై ఆరోపణలు వస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులపై చర్యలు కనిపించడం లేదని రోగులు, వారి బంధువులు విమర్శిస్తున్నారు. ఆసుపత్రి పరిస్థితిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, విద్యుత్ బ్యాకప్ వంటి కనీస సౌకర్యాలను వెంటనే మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా ఆసుపత్రిలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మండలాలలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### సెల్‌ఫోన్ లైట్‌తో వైద్యం....!

అనంతపురం సర్వజన ఆసుపత్రిలో పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో చెప్పడానికి ఇదో ఉదాహరణ. అధికారుల నిర్లక్ష్యమో గానీ ఆసుపత్రిలో కనీస వసతులు కల్పించలేని పరిస్థితి. ఆఖరికి సరిపడా వెలుతురు లేక సెల్‌ఫోన్ టార్చ్ ఆధారంగా సిబ్బంది వైద్య సేవలు చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసు కోవచ్చు.... ఇంత జరుగుతున్న ఆసుపత్రి అదిధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం గమనార్హం... ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు....

- అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అధ్వాన్న పరిస్థితులు..
- నిర్లక్ష్యానికి కేరాఫ్‌గా మారిన అనంత సర్వజన ఆసుపత్రి
- వైద్యం అందక, కనీస సదుపాయాల్లేక రోగుల నరకయాతన...!
- కరెంటు కోతలతో రోగుల ఉక్కిరిబిక్కిరి
- సెల్ ఫోన్ లైట్ల వెలుగులో అరకొర వైద్యం
- స్ట్రెచర్లు, వీల్‌చైర్లు లేక రోగుల బంధువుల అవస్థలు
- జీజీహెచ్‌లో స్ట్రెచర్లు లేక చేతులపై రోగులను మోసుకెళ్లాల్సిన దుస్థితి
- వైద్యం కోసం రోగుల హాహాకారాలు...!
- సత్యకుమార్ ఇలాకా జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి ఇది
- మంత్రిగారు..... కలెక్టర్ సారు జర ఇటు చూడరు....!








# పనులు సకాలంలో పూర్తి చేయాలి

## జాప్యం చేస్తే బిల్లులు రావు: పీఆర్ ఎస్ఈ చిన్న సుబ్బరాయుడు

**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం :** జిల్లా వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హెల్త్ క్లినిక్‌లు, పంచాయతీ భవన నిర్మాణాలు, డిస్ట్రిక్ట్ మైనింగ్ ఫండ్స్ ఎంపీ ల్యాండ్స్ నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) వై. చిన్న సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు.




గురువారం అనంతపురం బుడ్డప్పనగర్‌లోని పీఆర్ సర్కిల్ కార్యాలయంలో పీఆర్ఐ ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్‌డివిజన్‌ల వారీగా మంజూరైన పనులు, పురోగతిలో ఉన్న ప్రాజెక్టుల స్థితిగతులను సమీక్షించి, ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల్లో నిర్లక్ష్యం లేదా జాప్యం చోటుచేసుకుంటే సంబంధిత బిల్లుల చెల్లింపులు ఆలస్యం అవుతాయని హెచ్చరించారు. కాబట్టి అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పీఆర్ఐ ఈఈ రాజన్న, డీఈఈలు కె. లక్ష్మీనారాయణ (అనంతపురం సబ్‌డివిజన్-1), లక్ష్మీనారాయణ (సబ్‌డివిజన్-2), రసూల్ (ఉరవకొండ), మురళీ (గుత్తి), రవీంద్ర (కళ్యాణదుర్గం), సుధాకర్ నాయక్ (రాయదుర్గం), యల్లమ నాయుడు (తాడిపత్రి), ఈఈ టు పీఏ విజయశేఖర్‌తో పాటు ఏఈఈలు పాల్గొన్నారు.

# ఘనంగా బాల గంగాధర్ తిలక్ 170వ జయంతి, చంద్ర శేఖర్ అజాద్ 120వ జయంతి వేడుకలు

**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో బాలగంగాధర్ తిలక్ 170వ జయం తి,చంద్రశేఖర్ ఆజాద్ 120వ జయం తి కార్యక్రమం కోశాధికారి జెన్నేకు ల్లాయిబాబు, వైస్ ప్రెసిడెంట్ షైక్షావ లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాల గంగాధర్ తిలక్, చంద్ర శేఖర్ ఆజాద్ చిత్ర పటాలకు కోశా ధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్, పూలమాల వేసిని వాళులర్పించారు. జాయింట్ సెక్రటరీ ల క్ష్మినారాయణ రెడ్డి మాట్లాడుతూ తిలక్‌ను భారత జాతీయోద్యమ పితగా పిలుస్తారు. దేశ వ్యాప్తంగాసా మాన్య ప్రజలను ఆ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేశారు. వీరు భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా రేగిన అశాంతికి మూల కారకుడు ఈనాడు. ఈయనకు లోకమా న్య తిలక్ అనే బిరుదు ఇచ్చారు చంద్రశేఖర్ ఆజాద్ ను చంద్రశేఖర్ అని కూడా పిలుస్తారు. వీరు ఒక భా రతీయ నాయకులడు,సామాజిక కా ర్యకర్త,అంబేద్కర్ వాది, న్యాయవాది. వీరు లోకసభ పార్లమెంటు సభ్యుడుగా పని చేశారు. ఆయన భీమ్ ఆర్మీకు అధిపతి.ఆజా ద్ సమాజ్ పార్టీ(కన్సీరామ్) జాతీయ అధ్యక్షుడు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు.




ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నేకుల్లాయిబాబు, వైస్ ప్రెసిడెంట్ షైక్షావళి, సెక్రెటరీ రామ్ మోహన్, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి, వెంకటేష్, నారాయణ రెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, దేవాదాస్, నరసింహులు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ప్రవీణ్ ఎంపిక

**కదిరి- సూర్య వాస్తవం :** తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షునిగా గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని నాగిరెడ్డిపల్లి లోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ గారి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి సేవలందించిన దానికి గాను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి



**పెద్ద పప్పూరు - సూర్య వాస్తవం :** తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి గురువారం పెద్ద పప్పూరు మండల కేంద్రంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక వసతులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ద్వారా పెద్ద పప్పూరు మండల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని, ప్రాథమిక ఆరోగ్య సేవలను వేగంగా మరియు సమర్థవంతంగా అందించేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని చెప్పారు. ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండే సేవలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

### - జీవీఎస్ఎస్ డిమాండ్



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని జీవీఎస్ఎస్ (గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం) రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లా డుతూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలో అవకతవకలు జరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.అలాగే, కాక్రోస్ జనతా పార్టీ పిలుపు మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు, యువతపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడం, అక్రమంగా నిర్బంధించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, మానవ హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు.నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్ చేశారు. అదేవిధంగా, రేపు లెఫ్ట్ వామపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బంద్ పిలుపుకు జీవీఎస్ఎస్ గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం తెలిపారు.

## పెన్నహోబిలం దేవస్థానంలో టెంకాయల విక్రయానికి వేలం పాట



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి ఆదాయం సమకూర్చే పలు వనరుల నిర్వహణ హక్కుల కోసం షీల్డ్ టెండర్‌తో పాటు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి సాకే రమేష్ బాబు, ధర్మకర్తల మండలి చైర్మన్ రేగాటి నాగరాజు తెలిపారు. వారు వేలానికి సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ, 2026--27 ఆర్థిక సంవత్సరానికి టెంకాయల విక్రయ హక్కు, కొబ్బరి చిప్పల సేకరణ హక్కుల కేటాయింపునకు ఈ నెల 30వ తేదీ (జూలై) ఉదయం 11 గంటలకు షీల్డ్ టెండర్‌తో కూడిన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల టెండర్‌దారులు రూ.1 లక్ష ధరావత్తు చెల్లించి హాజరు కావాలని సూచించారు. అలాగే, గుర్తింపు కోసం ఆధార్ కార్డు నకలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని అధికారులు పేర్కొన్నారు.

## పైపులైను పనులను తనిఖీ చేసిన గుత్తి మున్సిపల్ కమిషనర్ ...



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి మున్సిపాలిటీ పరిధిలో పామిడి నుండి నీటి సరఫరా అవుతున్న బావులలో ఎల్‌నినో ప్రభావం దృష్టిలో ఉంచుకుని పెన్నానది బావులలో నీరు ఇంకి పోకుండా, వర్షాభావ పరిస్థితుల వలన నీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించుటకు గాను పామిడి పెన్నానది ఒడ్డున ఉన్న పైపులైన్లకు అనుసంధానంగా కొత్త బోర్లు వేసి అక్కడి పైపులైన్లకు చేసి వాటి ద్వారా గుత్తి మున్సిపాలిటీకి నీటి సరఫరా చేయుటకు జరుగుతున్న పనులను తనిఖీ చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ హేమచంద్ర, ఏ.ఈ హరికిరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం....!

- వైద్యశాల భద్రత సిబ్బందికి యూనిఫామ్ ఎక్కడ....?
- అయోమయంలో రోగులు, వారి వెనకొచ్చిన బంధువులు
- ఇది కనేకల్ సిహెచ్‌సిలోని కొంతమంది సెక్యూరిటీ సిబ్బంది తీరు
- అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా....?





**కణేకల్‌- సూర్య వాస్తవం:**

కణేకల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది సెక్యూరిటీ గార్డులు అధికారిక యూనిఫాం లేకుండానే విధులు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ వందలాది మంది రోగులు, వారి సహాయకులు వస్తుండగా, భద్రతా సిబ్బందికి యూనిఫాం లేకపోవడంతో వారిని గుర్తించడం కష్టంగా మారుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం కనేకల్ సీహెచ్‌సీకి రోజుకు సుమారు 400 మంది వరకు ఓపీ నమోదవుతోంది. ఇంత రద్దీ ఉన్న ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు దారి చూపడం, జనసంచారాన్ని నియంత్రించడం, ఆసుపత్రి ఆస్తులను కాపాడడం, సందర్శకులను నియంత్రించడం వంటి బాధ్యతలు వారిపైనే ఉంటాయి. అయితే యూనిఫాం లేకపోవడంతో అసలు ఎవరు సెక్యూరిటీ గార్డో, ఎవరు సాధారణ వ్యక్తో గుర్తించడం కష్టంగా మారిందని రోగులు చెబుతున్నారు. సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫాం అనేది కేవలం దుస్తులు మాత్రమే కాదు, అది వారి అధికారిక గుర్తింపు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, బ్యాంకులు వంటి ప్రజా సేవా సంస్థల్లో భద్రతా సిబ్బంది ఒకే విధమైన యూనిఫాంలో కనిపించడం సాధారణం. అలాంటిది కనేకల్ సీహెచ్‌సీలో కొందరు గార్డులు సాధారణ దుస్తుల్లో విధులు నిర్వహించడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. యూనిఫాంలు ఇంకా అందలేదా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారా? లేక అధికారులు పర్యవేక్షణలో లోపం ఉందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు ఉన్నప్పటికీ, సిబ్బంది అధికారిక గుర్తింపులో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే వృద్ధులు, గర్భిణులు, అత్యవసర రోగులు అవసరమైన సమయంలో సెక్యూరిటీ సిబ్బందిని ఆశ్రయించాల్సి వస్తుంది. కానీ యూనిఫాం లేకపోవడం వల్ల ఎవరిని సంప్రదించాలో తెలియక అయోమయానికి గురవుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. కనీసం ఆసుపత్రి ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకుని సంబంధిత కాంట్రాక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు స్పందించి, యూనిఫాం లేని సెక్యూరిటీ గార్డులకు వెంటనే యూనిఫాం అందజేసి, భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదలు మెచ్చిన కనేకల్ వైద్యులు

- నాణ్యమైన వైద్యం అందించడమే మా లక్ష్యం: వైద్య బృందం
- డాక్టర్ జయశ్రీ, డాక్టర్ మహమ్మద్ హనీఫ్‌తో పాటు వైద్య బృందం సేవలతో రోజుకు 400 వరకు ఓపీ




**కణేకల్‌- సూర్య వాస్తవం:**

వైద్యో నారాయణో హరిః”...... అనేది మన సనాతన ధర్మంలో వైద్యుని గొప్పతనాన్ని చెప్పే ఒక ప్రసిద్ధ శ్లోక పాదం. మనం జీవించడానికి కారణమైన ప్రాణాన్ని సృష్టిస్తే, ఆ ప్రాణాన్ని కాపాడి పునర్జన్మనిచ్చే శక్తి వైద్యుడికి ఉంటుంది. అందుకే మన భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులు, గురువు తర్వాత వైద్యుడికి దైవంతో సమానమైన స్థానం ఇవ్వబడింది...కణేకల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో నిపుణులైన వైద్యులు అందిస్తున్న సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా సర్జన్ డా. మొహమ్మద్ హనీఫ్ మరియు గైనకాలజిస్ట్ డా. జయశ్రీ సేవలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. సర్జన్ డా. మొహమ్మద్ హనీఫ్ ఆసుపత్రికి వచ్చే రోగులకు శస్త్రచికిత్సలు, గాయాల చికిత్స, అత్యవసర వైద్య సేవలు సమర్థవంతంగా అందిస్తూ అనేక మందికి ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారు. చిన్నచిన్న శస్త్రచికిత్సలతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందిస్తూ రోగులకు మెరుగైన చికిత్స అందిస్తున్నారు.గైనకాలజిస్ట్ డా. జయశ్రీ గర్భిణులకు నాణ్యమైన ప్రసూతి సేవలు, మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించడం, హైరిస్క్ గర్భిణులను ప్రత్యేకంగా పర్యవేక్షించడం, సురక్షిత ప్రసవాలకు అవసరమైన వైద్య సేవలు అందించడం ద్వారా తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.అలాగే డాక్టర్ షరీఫ్, ఫిజీషియన్ డాక్టర్ రాజు, డాక్టర్ నిరీష, డాక్టర్ అబ్దుల్ సలాం, డాక్టర్ భారతి, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ మహేంద్ర పేదలు మెచ్చిన వైద్యులుగా ప్రజల గుండెల్లో నిలిచారు. వైద్యుల అంకితభావం, మెరుగైన వైద్య సేవలు, ఉచితంగా అందుతున్న మందులు, అత్యవసర చికిత్సలు, ప్రత్యేక వైద్యుల అందుబాటు వంటి కారణాలతో కనేకల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)పై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది.గతంలో రోజుకు సుమారు 150 మంది మాత్రమే ఓపీకి వచ్చేవారు. ప్రస్తుతం ఆ సంఖ్య 300 నుంచి 400 మందికి చేరుకోవడం ఆసుపత్రిపై ప్రజల్లో ఏర్పడిన నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఉదయం నుంచే మండలంలోని వివిధ గ్రామాల నుంచి రోగులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్నారు.కణేకల్ ప్రాంతం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి నగరానికి సమీపంలో ఉండటంతో గతంలో శస్త్రచికిత్సలు, ప్రసూతి సేవలు, అత్యవసర వైద్యం కోసం అధిక శాతం మంది బళ్లారికే వెళ్లేవారు. ఖర్చు, ప్రయాణం, సమయం వృథా కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు అదే సేవలు కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి రావడంతో బళ్లారి వెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని స్థానికులు చెబుతున్నారు.సర్జన్ డాక్టర్ మహమ్మద్ హనీఫ్ ఆధ్వర్యంలో అనేక శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయి. గైనకాలజిస్ట్ డాక్టర్ జయశ్రీ మహిళలు, గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. అలాగే డాక్టర్ షరీఫ్, ఫిజీషియన్ డాక్టర్ రాజు, డాక్టర్ భారతి, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ మహేంద్ర తదితర వైద్యులు రోగులకు సమర్థవంతమైన చికిత్స అందిస్తూ ప్రజల మన్ననలు పొందు తున్నారు.

**గ్రామీణ ప్రజలకు వరంగా ప్రభుత్వ ఆసుపత్రి**

మండలంలోని మారుమూల గ్రామాల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ ఆసుపత్రి పెద్ద ఆధారంగా మారింది. ఉచితంగా మందులు, ల్యాబ్ పరీక్షలు, గర్భిణుల వైద్య సేవలు, పిల్లలకు టీకాలు, డిజిటల్ ఎక్సరే,వృద్ధులకు చికిత్స వంటి సేవలు అందడంతో వేలాది కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతోంది.



**గుండెపోటు బాధితులకు ప్రాణరక్షక సేవలు**

ఇటీవలి కాలంలో గుండెపోటు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్టెమీ ప్రోగ్రాం కనేకల్ సీహెచ్‌సీలో కూడా అందుబాటులోకి వచ్చింది. గుండెపోటు వచ్చిన తొలి గంటల్లో ప్రాణాలను కాపాడే సుమారు రూ.40 వేల విలువైన ప్రాణరక్షక ఇంజెక్షన్‌ను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులు బళ్లారి లేదా అనంతపురం వెళ్లేలోపే కీలక చికిత్స పొందే అవకాశం ఏర్పడింది. ఇప్పటివరకు స్టెమీ ప్రోగ్రాం ద్వారా 24 ఇంజక్షన్లను వాడినట్లు వైద్యాధికారులు తెలిపారు.

అత్యవసర కేసులు, ప్రమాదాలు, పాము కాట్లు, విషప్రయోగాలు, ప్రసూతి అత్యవసర పరిస్థితుల్లో వైద్య బృందం 24 గంటలూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తోంది. అవసరమైన ప్రాథమిక చికిత్సతో పాటు పరిస్థితిని బట్టి ఉన్నత ఆసుపత్రులకు సకాలంలో రిఫర్ చేసే విధానం అమలులో ఉంది.ఆసుపత్రిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందిస్తుండటంతో రోజువారీ ఓపీ సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్య బృందం కృషి చేస్తుండటంతో కనేకల్ సీహెచ్‌సీ ప్రజల ఆదరణను పొందుతోంది. ఒకప్పుడు “ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే సరైన వైద్యం దొరకదు” అనే భావన ఉండేది. కానీ నేడు అదే ఆసుపత్రి ప్రజలకు భరోసా కేంద్రంగా మారింది. రోజురోజుకు పెరుగుతున్న ఓపీ, నాణ్యమైన వైద్య సేవలు, అత్యవసర చికిత్సల విస్తరణ, ప్రభుత్వ ఆరోగ్య పథకాల సమర్థ అమలుతో కనేకల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సరిహద్దు ప్రాంత ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తోంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతూ, “ప్రభుత్వ ఆసుపత్రిలోనూ ఉత్తమ వైద్యం అందుతుంది” అనే సందేశాన్ని కనేకల్ సీహెచ్‌సీ ఆచరణలో నిరూపిస్తోంది.

## నేడు ఎస్ఐఆర్ తుది గడువు :తహసీల్దార్ షర్మిల



**పామిడి-సూర్య వాస్తవం:** రాష్ట్రమంతటా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ( ఎస్ఐఆర్) ఎన్యూమరేషన్ గడువు నేడు శుక్రవారంతో ముగియనుందని తహసిల్దార్ షర్మిల పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారం స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలు చివరి దశకు చేరాయి. బిఎల్ఓలకు ఫారం ఇవ్వకపోయినా లేదా ఆన్లైన్ నమోదు పూర్తికాకపోయినా ఓటరు జాబితాలో పేరు తొలిగించే అవకాశముంది. ఇప్పటికే దాదాపు 98.3శాతం ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తయిందని ఈసీ వర్గాలు వెల్లడించాయి. కావున మీ ప్రాంతంలో గల సచివాలయంలోని బిఎల్ఓకు రెండు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు ఇచ్చి సరి చేసుకోండని ఆమె పేర్కొన్నారు. లేని ఎడల ఆగస్టు 4 తేదీన విడుదల అయ్యే ముసాయిద జాబితాలో మీ ఓటు గల్లంతయ్యే అవకాశం ఉందని ఆమె తెలిపారు.

# దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌ది కీలక పాత్ర

- పత్తికొండలో ఘనంగా లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు
- గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి, పత్తికొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి తూముకుంట ప్రతాపరెడ్డి, లోకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ పోషించిన కీలక పాత్రను, ఆయన చేసిన పోరాటాన్ని వివరించారు. ప్రజలను ఏకం చేయాలనే ఉద్దేశంతో బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాలను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు హాజరయ్యారు. మండల కమిటీలను వెంటనే పూర్తి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పత్తికొండ పట్టణంలో ఐదు రోజుల పాటు గణేష్ ఉత్సవాలు నిర్వహించాలనే డిమాండ్‌పై గత నాలుగు సంవత్సరాలుగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వంతో, ప్రజాప్రతినిధులతో, అధికారులతో సమన్వయం చేసుకుంటూ, శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా మరియు రాష్ట్ర కమిటీల సహకారంతో పత్తికొండ పట్టణంలోని సుమారు 130 గణేష్ మండపాల నిర్వాహకుల కోరిక మేరకు ఐదు రోజుల పాటు గణేష్ ఉత్సవాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కర్నూలు జిల్లా కార్యదర్శులు వీర్రాజు, రామలింగయ్య, గోవర్ధన్ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు మీనుగ రాజేష్, సంగు రాంబాబు, విశ్వహిందూ పరిషత్ పత్తికొండ--ఆలూరు నియోజకవర్గాల సంఘటన కార్యదర్శి ఆకుల భీమేష్, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి నాయకులు గిడ్డయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల

- ప్రతి క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జ్ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి





**డోన్ - సూర్య వాస్తవం :** స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లు పట్టణ, మండల అధ్యక్షులతో ప్రత్యేక అవగాహన, శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సాధించిన విజయాలు అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలను గ్రామాలు వార్డులు బూత్ స్థాయిలో విస్తృతంగా వివరించాలని సూచించారు ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ పనితీరును వివరించి, ప్రజాభిమానాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కృషితోనే పార్టీ మరింత బలపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వహణ, ప్రచార విధానం, ఇంటింటి ప్రచారం, ప్రజలతో సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా అవగాహన కల్పించారు. సమావేశానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు పట్టణ, మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# డైట్‌లో తొలి విడత ప్రవేశాలు జూలై 24 నుంచి ప్రారంభం

## - డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి

**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్టద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ డి.ఎల్.ఎడ్. కళాశాలల్లో ప్రవేశాలకు సీట్లు కేటాయించబడిన అభ్యర్థులకు జూలై 24 నుండి తొలి విడత ప్రవేశ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు రాయచోటి ప్రభుత్వ డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం డైట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెబ్ ఆధారిత ఆప్షన్ల నమోదు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందన్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుండి అడ్మిషన్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకుని, 24-07-2026 నుండి 29-07-2026 వరకు తమకు కేటాయించబడిన ప్రభుత్వ డైట్ కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ప్రవేశం పొందని అభ్యర్థుల సీట్లు నిబంధనల ప్రకారం తదుపరి విడత కౌన్సెలింగ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డైట్ అధ్యాపకులు మార్ల ఓబుల్ రెడ్డి, గిరిబాబు యాదవ్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్‌కు ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డికీ ఆహ్వానం



**డోన్ - సూర్య వాస్తవం :** డోన్ నియోజకవర్గంలో నిర్వహించనున్న మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని గురువారం వారి నివాసంలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు) ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను ఎమ్మెల్యే కి తెలియజేసి, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొంటూ, కార్యక్రమం విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అంతా పాల్గొన్నారు.

# శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకులకు ఆహ్వానం



**డోన్ - సూర్య వాస్తవం :** డోన్ పట్టణంలో నేషనల్ హైవే పక్కన 44 హైవే ప్రక్కన వెలసిన శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో జూలై 29.07.2026 బుధవారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించశీ జరుగుతుంది బాబా భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని షిరిడీ సాయిబాబా మందిరంలో కమిటీ సభ్యులు పత్రికా ప్రకటనలో తెలియజేశారు భక్తులులందరికీ .ఆహ్వానపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి బాబా మందిరం కమిటీ సభ్యులు ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్), భాష్యం రమణ చాటకొండ శ్రీనివాసులు, కందుకూరి పార్థసారథి కొండ సురేష్ ఆలా మల్లిఖార్జున శ్రీరాములు ముని కృష్ణయ్య రామచంద్రరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ బాలికల హాస్టల్‌కు నీటి ట్యాంకు వితరణ

- రూ.25 వేల విలువైన 2 వేల లీటర్ల ట్యాంకు అందజేసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పవన్



**డోన్ -సూర్య వాస్తవం :** సామాజిక బాధ్యతతో డోన్ పట్టణానికి చెందిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పవన్ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డోన్ బీసీ బాలికల హాస్టల్‌కు రూ.25 వేల విలువైన 2 వేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును విరాళంగా అందజేశారు. హాస్టల్‌లోని విద్యార్థినులకు తాగునీరు ఇతర అవసరాలకు నీటి నిల్వ సౌకర్యం మెరుగుపడేలా ట్యాంకును అందించడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. ఈ సందర్భంగా డోన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంతియాజ్ భాష, సబ్ జైలు ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొని పవన్ సేవాభావాన్ని అభినందించారు. సమాజంలోని దాతలు విద్యార్థుల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. పవన్ అం దించిన ఉదార విరాళానికి హాస్టల్ నిర్వాహకులు, సిబ్బంది, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డోన్ ఇండోర్ సెటిల్ సభ్యులు జహీర్, జయరంగా రెడ్డి, కర్ణాకర్, శ్రీకాంత్‌తో పాటు బీసీ బాలికల హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ చైతన్య సమితి సమావేశంను జయప్రదం చేయండి

- బీసీలు అందరూ ఏకం కావాలి



**బ్రహ్మంగారి మఠం- సూర్య వాస్తవం:** జాతీయ బిసి చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిసి రమణ ఆధ్వర్యంలో జరుగుతున్న బిసి చైతన్య సమితి కమిటీ ఏర్పాటుకు జరుగుతున్న సమావేశంలో బ్రహ్మంగారి మఠం మండలంలోని బిసి కులాల నాయకులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని బిసి పెద్దలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ ఆదివారం బ్రహ్మంగారిమఠంలోని పట్రా నాయుళ్ల కళ్యాణ మండపంలో ఉదయం సమావేశం ప్రారంభమవుతుందని వారు తెలిపారు. ఈ సమా వేశంలో బ్రహ్మంగారిమఠం చైతన్య సమితి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు బీసీ రమణ మరియు జిల్లా నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. కాబట్టి బ్రహ్మం గారిమఠం మండలంలోని అన్ని బిసి కులాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని వారు కోరారు.

# 2027 సమ్మర్ బాక్సాఫీస్ టార్గెట్!

కొంత కాలంగా తెలుగు సినిమాలు ఇండియాన్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు నమోదు చేస్తున్నాయో చెప్పాల్సిన పనిలేదు. ఒక సినిమాను మించి మరో చిత్రం భారీ వసూళ్లతో కాక పుట్టిస్తోంది. ఈనేపథ్యంలో రానున్న సమ్మర్ సీజన్ టాలీవుడ్ చరిత్రలోనే అత్యంత భారీ వ్యాపారానికి, సరికొత్త సంచలనాలకు వేదిక కాబోతోంది. పాన్-ఇండియా స్థాయిలో అగ్ర హీరోలు, దిగ్గజ దర్శకుల కలయికలో తెరకెక్కుతోన్న మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్‌లు అన్నీ ఒకే సీజన్‌లో క్యూ కట్టడం సినీ వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. 2027 సమ్మర్ సీజన్ బాక్సాఫీస్ వద్ద ఏకంగా 4000 కోట్ల భారీ బిజినెస్‌ను నమోదు చేసే దిశగా అడుగులు వేస్తోంది. తెలంగాణవార్తలు మహా సమ్మర్ రేసులో ముందుగా మార్చి 5న పాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న -స్పిరిట్- విడుదల కానుంది. పోలీసు నేపథ్యంలో అత్యంత పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా వస్తోన్న చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. మార్చి ప్రారంభంలోనే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌తో టాలీవుడ్ సమ్మర్ బాక్సాఫీస్ వేట అత్యంత గ్రాండ్‌గా ప్రారంభం కానుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అటుపై సమ్మర్ వేడిని మరింత పెంచుతూ ఏప్రిల్ 7న దర్శకధీరుడు రాజమౌళి - సూపర్ స్టార్ మహేష్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న గ్లోబ్-ట్రాటింగ్



యాక్షన్ అడ్వెంచర్ -వారణాసి- ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్ -హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో రూపుదిద్దుకుంటున్న చిత్రంపై గ్లోబల్ మార్కెట్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా విడుదల అనంతరం బాక్సాఫీస్ రికార్డులన్నీ తలకిందులు కావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏకంగా 120 దేశాల్లో వారణాసి వసూళ్ల సునామీ సృష్టిస్తుందని భారీ అంచనాలున్నాయి. ఈ ఉత్కంఠకు తోడుగా జూన్ 11న మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న -డ్రాగన్- చిత్రం సమ్మర్ సీజన్‌కు అదిరిపోయే ముగింపునివ్వనుంది. -సలార్-, -కేజీఎఫ్- వంటి ఇండస్ట్రీ హిట్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలున్నాయి. దీంతో ఈ కాంబినేషన్ బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తుందో? చెప్పాల్సిన పనిలేదు. అలా మార్చి, ఏప్రిల్, జూన్ నెలల్లో వరుసగా వస్తున్న మూడు భారీ చిత్రాలు తెలుగు చిత్ర పరిశ్రమనే కాకుండా భారతీయ బాక్సాఫీస్ రికార్డుల లెక్కలన్నింటినీ మార్చేయడం ఖాయమని ట్రేడ్ అంచనా వేస్తోంది. ఒకదాని తర్వాత ఒకటిగా రానున్న సంచలన ప్రాజెక్ట్‌ల వల్ల థియేటర్లలో ఎవర్గ్రీన్ పండగ వాతావరణం నెలకొంటుంది. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు ఈ సీజన్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## బిగ్ బాస్ అవకాశాన్ని వదులుకున్నా.. కారణం ఇదే: సత్యశ్రీ

- కుటుంబం కోసం అవకాశాన్ని వదులుకున్నానన్న సత్యశ్రీ

బుల్లితెరపై పాపులర్ కామెడీ షో 'జబర్దస్త్' ద్వారా గుర్తింపును సంపాదించుకున్న నటి సత్యశ్రీ. ముఖ్యంగా చమ్మక్ చంద్ర టీమ్‌లో సుదీర్ఘకాలం అలరించిన ఆమె, తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ గుర్తింపుతోనే వెండితెరపైనా వరుస అవకాశాలు దక్కించుకుంటూ నటిగా ముందుకు సాగుతోంది. అయితే గత కొంతకాలంగా ఆమె బుల్లితెర బిగ్గెస్ట్ రియాలిటీ షో 'బిగ్‌బాస్'లోకి ఎంట్రీ ఇవ్వబోతోందంటూ నెట్టింట ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సత్యశ్రీ ఈ ప్రచారంపై స్పందిస్తూ అసలు నిజాలను వెల్లడించింది. తనకు బిగ్‌బాస్ నిర్వాహకుల నుంచి పిలుపు వచ్చిందనేది వాస్తవమేనని, ఆఫర్ వచ్చిందని స్పష్టం చేసింది. అయితే ఆ క్రేజీ అవకాశాన్ని తాను ఒప్పుకోలేకపోయానని తెలిపింది. తనపై కుటుంబ బాధ్యతలు ఎక్కువగా ఉన్నాయని, ఇంటి బయట తాను చూసుకోవాల్సిన పనులు చాలా ఉన్నాయని పేర్కొంది. అంతేకాకుండా తన కుటుంబ సభ్యులను వదిలి సుదీర్ఘకాలం దూరంగా ఉండటం తన వల్ల కాదని, అందుకే బిగ్‌బాస్ ఆఫర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈమె టీవీ షోలతో పాటు సినిమాల్లోనూ నటిస్తూ తన కెరీర్‌ను బిజీగా గడిపేస్తోంది.





## 'చెన్నై లవ్ స్టోరీ'కి భారీ క్రేజ్.. హాట్ కేకుల్లా అమ్ముడైన ప్రీమియర్ టికెట్లు

- 'చెన్నై లవ్ స్టోరీ' పెయిడ్ ప్రీమియర్లకు అనూహ్య స్పందన
- ప్రధాన కేంద్రాల్లో హౌస్‌ఫుల్ అయిన షోలు
- జూలై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న సినిమా
- ఏపీ, తెలంగాణలో సినిమాపై కనిపిస్తున్న భారీ క్రేజ్

యువతరం కథానాయకుడు కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. రేపు జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాకు ఒకరోజు ముందుగా ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు అన్ని ప్రధాన కేంద్రాల్లో టికెట్లు పూర్తిగా అమ్ముడై, షోలు హౌస్‌ఫుల్ అయ్యాయి.ప్రేక్షకుల నుంచి వస్తున్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పలు థియేటర్ల యాజమాన్యాలు అదనపు స్క్రీన్లను జోడిస్తున్నాయి. హైదరాబాద్‌లోని ప్రసాద్స్, ఏఎంబీ సినిమాస్, పీవీఆర్ వంటి ప్రముఖ మల్టీప్లెక్సులతో పాటు విజయవాడ, వైజాగ్, కాకినాడ, రాజమండ్రి వంటి నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సోషల్ మీడియాలో చిత్ర బృందం ఈ విషయాన్ని ప్రకటిస్తూ, షోలు సోల్డ్ అవుట్ అయినట్లు వెల్లడించింది. గతంలో కొన్ని చిత్రాలకు ఫలించిన పెయిడ్ ప్రీమియర్ల వ్యూహం, 'చెన్నై లవ్ స్టోరీ' విషయంలోనూ భారీ విజయాన్ని అందుకుంది. ఈ అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే, రేపు విడుదల కానున్న ఈ చిత్రానికి ఘనమైన ఓపెనింగ్స్ ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం మీద, విడుదలకు ముందే హౌస్‌ఫుల్ బోర్డులతో ఈ సినిమా ప్రేక్షకులలో భారీ అంచనాలను నెలకొల్పింది.ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాకు రవి నంబూరి దర్శకత్వం వహించారు. మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఎస్.కె.ఎన్, సాయి రాజేష్ నిర్మించగా, ధీరజ్ మొగిలినేని సహ నిర్మాతగా వ్యవహరించారు. కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలను దర్శకుడు రవి నంబూరితో కలిసి నిర్మాత సాయి రాజేష్ పంచుకోవడం విశేషం.'బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సాయి రాజేష్ అందిస్తున్న కథ కావడంతో 'చెన్నై లవ్ స్టోరీ'పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి. కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఈ ప్రేమకథ ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



# వైభవ్ సూర్యవంశీ దంచుడు... జింబాబ్వేపై టీమిండియా ఈజీ విక్టరీ

- తొలి టీ20లో జింబాబ్వేపై భారత్ 7 వికెట్ల తేడాతో విజయం- అరంగేట్ర మ్యాచ్‌లోనే 19 బంతుల్లో 50 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ
- మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ ధాటికి 125 పరుగులకే పరిమితమైన జింబాబ్వే-13.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించిన భారత్

జింబాబ్వే పర్యటనను భారత జట్టు ఘన విజయంతో ప్రారంభించింది. హరారే వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ (50; 19 బంతుల్లో 4ఇ4, 4ఇ6) విధ్వంసకర అర్ధశతకంతో చెలరేగడంతో టీమిండియా సునాయాసంగా నెగ్గింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.126 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. అభిషేక్ శర్మ (1) త్వరగా ఔటయ్యాడు. అయితే, మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 19 బంతుల్లోనే మెరుపు అర్ధశతకం పూర్తి చేసి జింబాబ్వే బౌలర్లను ఉతికారేశాడు. అతనికి ఇషాన్ కిషన్ (35) చక్కటి సహకారం అందించడంతో భారత్ విజయం సులువైంది. వీరిద్దరూ ఔటయ్యాక, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (28 నాటౌట్), తిలక్ వర్మ (6 నాటౌట్) మిగిలిన లాంఛనాన్ని పూర్తి చేశారు.





దీంతో భారత్ 13.2 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానీ రెండు వికెట్లు తీశాడు.అంతకుముందు, టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నిర్ణయం సరైనదని బౌలర్లు నిరూపించారు. యువ పేసర్ మయాంక్ యాదవ్ (2/18) తన వేగంతో జింబాబ్వే బ్యాటర్లను వణికించాడు. మరో పేసర్ ప్రిన్స్ యాదవ్ (2/19) కూడా రాణించడంతో ఆతిథ్య జట్టు 32 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో వెస్లీ మధెవెరె (39), తడివానశే మరుమాని (27 నాటౌట్) కాసేపు పోరాడినా స్కోరు బోర్డును వేగంగా ముందుకు నడిపించలేకపోయారు. దీంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు మాత్రమే చేయగలిగింది.



## కామన్వెల్త్ క్రీడలు మొదలవకముందే భారత్ ఖాతాలో మెడల్.. ఎలాగంటే?

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా 23వ కామన్వెల్త్ క్రీడలు ఇంకా అధికారికంగా ప్రారంభం కాకముందే భారత్ తన పతకాల ఖాతా తెరిచింది. ఒలింపిక్ పతక విజేత, స్టార్ బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్ బరిలోకి దిగకుండానే దేశానికి తొలి పతకాన్ని ఖాయం చేసింది. మహిళల 75 కేజీల మిడిల్‌వెయిట్ విభాగంలో పోటీ పడుతున్న ఆమె, నేరుగా సెమీ ఫైనల్‌కు అర్హత సాధించడంతో ఈ అరుదైన ఘనత సాధ్యమైంది.

### ఎలా సాధ్యమైందంటే?

లవ్లీనా పోటీ పడుతున్న 75 కేజీల బాక్సింగ్ విభాగంలో కేవలం ఐదుగురు అథ్లెట్లు మాత్రమే బరిలో ఉన్నారు. డ్రాలో తక్కువ మంది ఉండటంతో లవ్లీనాతో సహా ముగ్గురు బాక్సర్లకు నేరుగా సెమీ ఫైనల్‌కు 'బై' లభించింది. మిగిలిన ఇద్దరు క్వార్టర్ ఫైనల్‌లో తలపడనున్నారు. కామన్వెల్త్ క్రీడల నిబంధనల ప్రకారం.. సెమీ ఫైనల్‌లో ఓడిపోయిన ఇద్దరు బాక్సర్లకు కాంస్య పతకాలు లభిస్తాయి. ఈ లెక్కన, లవ్లీనా తన తొలి బౌట్‌లో బరిలోకి దిగకముందే కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంది.

### తదుపరి లక్ష్యం స్వర్ణమే

కాంస్య పతకం ఖరారైనప్పటికీ లవ్లీనా ప్రస్థానం ఇప్పుడే మొదలైంది. ఈ నెల 31న జరిగే సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఆమె టాఫాకితో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఫైనల్‌కు చేరి, స్వర్ణ పతకం కోసం పోటీపడుతుంది. దాంతో కనీసం రజతం ఖాయమవుతుంది. ఒకవేళ సెమీస్‌లో ఓడినా, ఆమె కాంస్య పతకంతో స్వదేశానికి తిరిగి వస్తుంది.

### భారత్ ప్రస్థానం షురూ

ఈసారి కామన్వెల్త్ క్రీడల్లో భారత్ 124 మంది సభ్యులతో కూడిన బలమైన బృందంతో పాల్గొంటోంది. నేడు ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుండగా, అంతకుముందే రెండు లాన్ బౌల్స్ మ్యాచ్‌లతో భారత క్రీడాకారులు తమ ప్రస్థానాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. లవ్లీనా రూపంలో తొలి పతకం ఖరారు కావడం భారత శిబిరంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# సామాజిక సేవలో అగ్రగామి “టాటా కెమికల్స్” సంస్థ

- వెండ్లూరుపాడు బడికి రూ. 45వేలతో వాటర్ ఫిల్టర్ అందజేత
- మొక్కల పంపిణీ, ఉచిత కంప్యూటర్ శిక్షణ, ట్యూషన్ల ఏర్పాటు




**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు సెజ్ లోని ప్రముఖ పరిశ్రమ”టాటా కెమికల్స్” సంస్థ తమ సామాజిక బాధ్యతను చాటుకుంటూ,పరిశ్రమల నిర్వహణతో పాటు స్థానిక ప్రాంతాల అభివృద్ధికి, ముఖ్యంగా చిన్నారుల విద్య, ఆరోగ్య రక్షణకు నిరంతరం అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో ఆదర్శనీయంగా నిలుస్తున్నాయి. ఇందులో భాగంగా చుట్టుపక్కల గ్రామాల ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రా ల్లోని చిన్నారుల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ సంస్థ ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గురువారం పరిసర ప్రాంతాల్లోని అనేక అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు ఉచితంగా మినరల్ వాటర్ ఫిల్టర్లను అందజేసి విద్యార్థులపై తమకున్న మక్కువను చాటుకుంది. ముఖ్యంగా వెండ్లూరుపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తాగునీటి ఇబ్బందులను గమనించిన రైతు, పాత్రికేయుడు పర్వత రెడ్డి కిషోర్ రెడ్డి,చిన్నారులకు స్వచ్ఛమైన నీరు అందించాలని టాటా కెమికల్స్ యాజమాన్యానికి ప్రత్యేకంగా అభ్యర్థించగా, ఆయన విజ్ఞప్తిపై సంస్థ తక్షణమే స్పందించింది. సుమారు రూ. 45,000 విలువైన అత్యాధునిక మినరల్ వాటర్ ఫిల్టర్‌ను ఆ పాఠశాలకు సమకూ ర్చడమే కాకుండా, అదే ఉత్సాహంతో చుట్టుపక్కల ఉన్న మరిన్ని విద్యాసంస్థలకు సైతం ఈ సదుపాయాన్ని విస్తరించ పజేయడం విశేషం. ఇలా ఒకే రోజున పలు పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ ఫిల్టర్లు అందజేసి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడిన టాటా కెమికల్స్ యాజమాన్యానికి ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు టాటా కెమికల్స్ యాజమాన్యం అందిస్తున్న ఈ సాయం మరువలేనిదని, విద్యార్థుల సమస్యపై చొరవ చూపిన పర్వత రెడ్డి కిషోర్ రెడ్డి అభినందనీయుడని గ్రామస్తులు కొనియాడారు.కేవలం తాగునీటి సదుపాయమే కాకుండా, టాటా కెమికల్స్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా పాఠశాలల్లో పండ్ల మొక్కల పంపిణీతో పాటు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం వంటి పర్యావరణహిత కార్యక్రమాలను చేపడుతోంది.

అదేవిధంగా విద్యార్థులలో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఒక మొబైల్ బస్సును ఏర్పాటు చేసి,అందులో అధునాతన కంప్యూటర్లను అమర్చింది.ఈ బస్సు మండలంలోని వివిధ పాఠశాలలకు ప్రతిరోజు వెళ్తూ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్యను నేర్పిస్తోంది.దీనితో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ సాయంత్రం సమయంలో ప్రత్యేక ట్యూషన్లను ఏర్పాటు చేసి ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడంలో సంస్థ తన ఉదారతను చాటుకుంటోంది.

# చేనేతన్నల కుటుంబాలకు ఆర్థిక భద్రత...

- సంప్రదాయ చేనేత రంగానికి నూతన ఊపిరి పొసే దిశగా రాష్ట్ర కేబినెట్..
- చేనేతన్నల అభివృద్ధి మా ధ్యేయం : మంత్రి సత్య కుమార్ యాదవ్”



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు, సంప్రదాయ చేనేత రంగానికి నూతన ఊపిరి పోసే దిశగా రాష్ట్ర కేబినెట్ “నేతన్న సేవలో” పథకానికి ఆమోదం తెలపడం మన ధర్మవరంతో పాటు రాష్ట్రంలోని లక్షలాది నేతన్న కుటుంబాలకు ఎంతో ఆనందాన్ని కలిగించిన చారిత్రాత్మక నిర్ణయం. చేనేత రంగాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో ఈ పథకానికి ఆమోదం తెలిపిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొణిదెల కి,రాష్ట్ర మంత్రి సవితమ్మ కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ధర్మవరం చేనేతకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం,నేతన్నల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ఈ పథకం అమలుకు తన వంతు కృషి చేసిన మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.“నేతన్న సేవలో” పథకం ద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో ఆర్థిక భరోసా, సామాజిక భద్రత, అభివృద్ధికి కొత్త అవకాశాలు లభిస్తాయని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. నేతన్న సంక్షేమమే మా లక్ష్యం...చేనేత అభివృద్ధియే మా సంకల్పం అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

# ఆక్రమిత ప్రభుత్వ భూమి సాగుకు సిద్ధం...

## - మాది కాదంటున్న రెవెన్యూ అధికారులు



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది.ఎవరికి వారుగా అనుమతులు లేకున్నా ఆక్రమించి, ఆధీనం చేసుకుంటున్నారు.ప్రపతి పలుకుబడి ఉపయోగించి కొందరు,అధికారుల సహకారంతో మరికొందరు భూములు ఆక్రమించుకోవడం పరిపాటిగా మారింది. దొరవారిసత్రం మండల పరిధిలోని,నెలబల్లి రెవెన్యూ,నెల్లూరు పల్లి గ్రామ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 127 లో కొందరు వ్యక్తులు సుమారు 10 ఎకరాలపై ఆక్రమించి సాగుకు సిద్ధం చేస్తున్నారు.ఆ ప్రాంతంలో ఉన్న వృక్షాలను సైతం తొలగించి చదును చేసి,స్వాధీనం చేసుకున్నారు.కొన్ని రోజులుగా భారీ యంత్రాలు ఆ భూమిలో పనిచేస్తున్న అటు రెవెన్యూ,ఇటు



ఫారెస్ట్ అధికారులు అసలు ఆ భూమి ఎవరిది అన్నది సర్వే చేసి నిర్ధారణ చేసుకోలేదు. స్థానిక వీఆర్వో రమేష్ ని వివరణ కోరగా ఆక్రమిత భూమి రెవెన్యూ కు సంబంధం లేదని తేల్చి చెప్పేశారు.అయితే ఆ భూమి అటవీ శాఖకు సంబంధించినదా!అనేది ఫారెస్ట్ అధికారులు నిర్ధారించాల్సి ఉంది. మండల పరిధిలో అటవీ పోరంబోకు భూములు ఫారెస్ట్ కు అతి సమీపంలో ఉండడం,ఈ భూమికి దిక్కెవరు అన్న భావనతో అటవీ అధికారుల మచ్చికతో భూములు ఆక్రమణకు గురవుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.అటవీ శాఖ అధికారులు ఆ భూమి మాది కాదంటే,రెవెన్యూ వారు మాకు సంబంధం లేదంటుండడంతో ఆ భూమి మరి దేవుడిదా అని భావించాల్సి ఉంది.ఏదిఏమైనా నెల్లూరుపల్లి గ్రామ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూములకు రక్షణ కరువవుతుంది.ఏది ఏమైనా ఆక్రమణకు గురవుతున్న భూములు ప్రభుత్వానివే కదా,ఆ రెండు శాఖలు సమన్వయంతో సర్వే చేసి భూములను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజానీకం వాదన

# సూళ్లూరుపేట ఎంపీడీఓకి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన సూళ్లూరుపేట ఎంపీడీఓ అవధానం మురళి కర్మదిన కార్యక్రమానికి సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మురళి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్లిష్ట సమ యంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,మురళి ప్రభుత్వ సేవలో ప్రజలకు ఎంతో నిబద్ధతతో సేవలం దించారని కొనియాడారు. వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట టౌన్ అధ్యక్షులు కలికి మాధవ్ రెడ్డి ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ రెడ్డి నాయుడుపేట ఎంపీపీ కూరగుండ ధనలక్ష్మి నాయుడుపేట టౌన్ కార్యదర్శి పెర్నాటి రాహుల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

**పామిడి -సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలో ఆదర్శ పాఠశాలలో గురువారం 7,8,9,11 వ తరగతుల విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన సదస్సులో శిక్షణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏవో శ్రీమతి పి.కృష్ణకుమారి మాట్లాడుతూ సాయిల్ శాంపుల్ కలెక్షన్ సాయిల్ శాంపుల్ టెస్టింగ్, మరియుజనరేషన్ ఆఫ్ సాయిల్ హెల్త్ కార్డ్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. భూసార పరీక్ష కేంద్రం నుండి వచ్చిన ఏవో నివేదిత మాట్లాడుతూ సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్, మొబైల్ అప్లికేషన్, నేల ఆరోగ్యం మరియు వ్యవసాయంలో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది . భూసార పరీక్ష ఫలితాల గురించి, విశ్లేషణ పద్ధతుల గురించి మేజరు, సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఆదర్శ పాఠశాల సైన్స్ టీచర్ శశికిరణ్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి ఫయాజ్, ఏటిఎంఎ, బిటియం లావణ్య, తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# కవి సమ్మేళనంలో లీలా మనోహర్‌కు సన్మానం

**పామిడి -సూర్య వాస్తవం :** అనంతపురం ఆర్ట్స్ కాలేజీ లో దాశరథి జయంతి ని విద్యార్థుల నడుమ శ్రీ కళా పీఠం అధ్యక్షురాలు ఉమాదేవి తెలుగు డిపార్ట్మెంట్ బోధకులు అంకె శ్రీనివాస్ కవులు, కవియిత్రి లు ఘనంగా కవి సమ్మేళనం నిర్వహించి నివాళులు అర్పించారు. ఆయన సాహిత్యంకు చేసిన సేవలు గురించి కొనియా డారు. ఆయన తెలంగాణ విప్లవ కవిగా, గీత రచయితగా కేంద్ర సాహిత్యఅవార్డు గ్రహీత గా నాటకాలు, కవితలు, నాటికలు, భక్తి గీతాలు ఇలా ఎన్నో విభిన్న కోణాల్లో సాహిత్యాన్ని అందించిన దాశరథి కి విద్యార్థుల నడుమ కవులు అయన సాహిత్యాన్ని కవితల రూపంలో చదివారు. ఈ కార్యక్రమంలో శ్రీ కళా పీఠం అధ్యక్షు రాలు ఉమాదేవి, టౌన్ బ్యాంకు చైర్మన్ మురళి రాయల్, తెలుగు డిపార్ట్మెంట్ లెక్చరర్ అంకె శ్రీనివాసులు, తుమచర్ల రాజ రామ్, తరిమెల అమరనాథ్ రెడ్డి. పామిడి లీలా మనోహర్, టి వి రెడ్డి, గుడిపాటి సూర్యం, నాగముని, శుభ మహి, రాధా రమణి, జూటూరి షరీఫ్, ఈరన్న, ఏ ఏ నాగేంద్ర, జయరాం, సూర్య నారాయణ రెడ్డి, నాగవేణి, ప్రసాద్, శంకర్ రెడ్డి. లక్ష్మి శామ్, భవాని,అంకె రామలింగయ్య మధుర శ్రీ తదితరులు పాల్గొన్నారు.





# సరుకులు నాణ్యత కోల్పోతే వాటిని పూర్తిగా తొలగించండి

## - తహాశీల్దార్ రాజేంద్ర

**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** విద్యార్థుల ఆహార సరఫరాకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం,పలు రకాల పప్పు దినుసులతోపాటు, కూరగాయలు నాణ్యత కోల్పోతే వాటిని పూర్తిగా తీసివేయాలని తాసిల్దార్ రాజేంద్ర సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాకశాలను పరిశీలించి, మధ్యాహ్న భోజనానికి సిద్ధం చేసిన ఆహార పదార్థాలన్నిటిని పరిశీలించడమే కాకుండా నాణ్యతను రుచి చూసి తెలుసుకున్నారు. అదేవిధంగా బియ్యం నాణ్యతను పరిశీలించి,వంట గదిలో అన్యలువ ఉంచిన ఫల సరుకులను తనిఖీ చేశారు. అనంతరం ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు విద్య బోధన,వసతి సౌకర్యాలపై ప్రిన్సిపాల్ పార్వతితో చర్చించారు. విద్యార్థులు భోజనం చేసేందుకు సరి అయిన వసతి సౌకర్యం లేదని తెలపడంతో దాతల ద్వారా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.నాణ్యమైన విద్యుత్ తో పాటు,ఆహార పదార్థాలు రుచికరంగా ఉండేలా వండి సరఫరా చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్వతి, అకౌంటెంట్ గౌతమి, ఏఎన్ఎం సుమతి పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )